



# విజయభాను

Years of Excellence
విజయభాను
వార్షికోత్సవ శుభాకాంక్షలు

విజయవాడ, ఆదివారం 06-08-2017 | VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION | సంపుటి : 10 సంచిక : 64 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఈవ్‌టీజింగ్‌ను రూపుమాపేందుకు చర్యలు



విజయవాడ: నగరంలో ఈవ్‌టీజింగ్‌ను రూపుమాపేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటోందని నగర సంయుక్త కమిషనర్ బీవీ రమణకుమార్ అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలిలో ఈవ్‌టీజర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ ఈవ్‌టీజర్లను వదిలేస్తే మరిన్ని పెద్ద తప్పులు చేసేందుకు అవకాశం ఉందని, అందుకని కౌన్సెలింగ్ ద్వారా వారిలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు నగరంలో 700 మందిని పట్టుకున్నామని చెప్పారు.

వారిపై కేసులు నమోదు చేయకపోయినా పోలీసు రికార్డుల్లో ఎక్కుతారన్నారు. కౌన్సెలింగ్ ద్వారా వీరిలో పరివర్తన వస్తే, కాండక్ట్ సర్టిఫికెట్ కోసం ఎవరైనా పోలీసులను సంప్రదిస్తే, మహిళామిత్రతో మాట్లాడి వారు సూచించిన దాని ప్రకారం ధ్రువపత్రం ఇస్తామని తెలిపారు. డీసీపీ భూపాల్ రావు, ఏసీపీ నాయుడు మాట్లాడుతూ యువత తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించాలని, తెలియక చేసిన తప్పును, పునరావ ృతం కాకుండా చూడాలని సూచించారు. మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య మాట్లాడుతూ మన సంస్క ృతి, సంప్రదాయాలకు వ్యతిరేకమైన పనులను ఎవరూ చేయకూడదని చెప్పారు. ఏసీపీ సత్యానందం, డాక్టర్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



విజయవాడ: రాజకీయాలకు పనికిరాని వ్యక్తి వై.ఎస్. జగన్ అని, ప్రతిపక్ష నేతగా కాకుండా ఫ్యాక్షనిస్టులా ఆయన వ్యవహరిస్తున్నారని, తెదేపానేత దేవినేని అవినాష్ అన్నారు. నంద్యాల సభలో సీఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం జగన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రాభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తున్న వ్యక్తిపై, తన స్థాయిని మరిచి జగన్ మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. అనంతరం సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు, విద్వేషాలు, అహింసను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన జగన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ పటమట సీఐ దామోదర్‌రావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కడియాల బుచ్చిబాబు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ఆళ్ల చెల్లారావు, కలపాల అంబేద్కర్, రామాయణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు

- పలువురు ప్రముఖుల అభినందనలు
- వెంకయ్య స్వగ్రామంలో సంబరాలు
- రాజ్యసభ సభ్యుడే రాజ్యసభ చైర్మన్ కావడం ఇదే ప్రథమం
- ఈ నెల 11న ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకూ పార్లమెంట్ ఆవరణలో ఓటింగ్ జరిగింది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఓటేశారు. అనంతరం కౌంటింగ్ చేపట్టారు. ఆ తర్వాత వెంకయ్యను విజేతగా ప్రకటించారు. ఒక రాజ్యసభ సభ్యుడే రాజ్యసభ చైర్మెన్ కావడం ఇదే ప్రథమం. వెంకయ్య గెలుపుతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా బిజెపి పాలిత, ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. 13వ ఉపరాష్ట్రపతిగా ఈ నెల 11న వెంకయ్య ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వెంకయ్యనాయుడు 272 ఓట్ల భారీ మెజారిటీతో గోపాల్‌గాంధీ పై గెలుపొందారు. వెంకయ్యనాయుడుకి 516 ఓట్లు రాగా, గోపాల క‌ృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి

తరువాయి 2లో

## ఆ ఒక్కటి చాలు...

**అన్ని సవాళ్ళు పటాపంచలు : మోదీ**



న్యూఢిల్లీ : ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళ పరిష్కారానికి ఏకైక మార్గం చర్చలేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఉగ్రవాదం నుంచి మొదలుపెట్టి వాతావరణ మార్పుల వరకు అనేక సమస్యలు ప్రపంచాన్ని వేధిస్తున్నాయని, వీటిని చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించుకోగలమని తెలిపారు. ఘర్షణ నివారణ, పర్యావరణ అవగాహనలపై అంతర్జాతీయ కార్యక్రమం సంవాద్ రెండో సంచికకు పంపించిన ఓ వీడియో సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

పరస్పర

తరువాయి 2లో

## నాకు ఓటేసిన అందరికీ కృతజ్ఞతలు

### : జీకే గాంధీ



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ఎన్నికల్లో తనకు ఓటేసిన అందరికీ ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాల్‌కృష్ణ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. విపక్ష పార్టీలు ఉమ్మడిగా చక్కటి సత్తా చూపుతాయని తాను అంచనా వేశానట్టే

తరువాయి 2లో

## నేటి నుంచి శాప్‌లో ప్రవేశాలకు ఎంపికలు

విజయవాడ: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాప్ అకాడమీల్లో ప్రవేశాలకు ఈ నెల 5 నుంచి రాష్ట్ర స్థాయిలో ఎంపికలు నిర్వహిస్తామని శాప్ వీసీ అండ్ ఎండీ నల్లపురాజు బంగార్రాజు పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఎంపికలకు అర్హులన్నారు. తొలి విడతగా బాలికల విభాగంలో జిమ్నాస్టిక్స్, జూడో, అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశాల్లో ఈ నెల 5, 6 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో ఎంపికలు నిర్వహిస్తామన్నారు.

అదే విధంగా తొలి విడతగా బాలుర విభాగంలో ఆర్చరీ, రైఫిల్ షూటింగ్, బాక్సింగ్, జూడో క్రీడాంశాల్లో ఈ నెల 9, 10 తేదీల్లో విశాఖపట్నం జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు సంబంధిత క్రీడాంశాల్లో సాధించిన ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.


## కాంగ్రెస్ రహిత భారత్ బీజేపీ పగటికల



న్యూఢిల్లీ: కాంగ్రెస్ రహిత భారత్ (కాంగ్రెస్ ముక్త్ భారత్)కు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఎంత మాత్రం విజయవంతం కావని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రం ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. గుజరాత్‌లో రాహుల్ గాంధీ కాన్వాయ్‌పై జరిగిన దాడిని ట్విట్టర్‌లో చిదంబరం ప్రస్తావిస్తూ, 'తిట్టిపోయడాలు, తప్పుడు ఆరోపణలు, నిరసనలను అణిచివేయడం, ఇప్పుడు హింసాకాండ. ఎన్నిచేసినా కాంగ్రెస్ రహిత భారత్ కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఫలవంతం కానేరవు' అని ఆయన అన్నారు. రాహుల్‌పై జరిగిన దాడిని బీజేపీ జాతీయ నాయకత్వం ఎందుకు ఖండించడం లేదని మరో ట్వీట్‌లో చిదంబరం ప్రశ్నించారు. రాహుల్ కాన్వాయ్‌పై గుజరాత్‌లో జరిగిన దాడిపై కాంగ్రెస్ శనివారం నాడు తీవ్ర స్థాయిలో ఆరోపణలు, నిరసనలకు దిగింది. రాహుల్‌పై 'హత్యాయత్నం' జరిగిందని కాంగ్రెస్ మండిపడింది. ప్రత్యర్థి నేతలపై హింస, బెదిరింపులు, భౌతిక దాడులకు దిగడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు పరిపాటైందని, రాహుల్‌పై జరిగిన దాడికి కేంద్రం, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్

తరువాయి 2లో

## టేకిట్ ఈజీ



మీరూ సీఎం దృష్టిలో పడాలనుకుంటే ఏదో సమస్యపై స్పందించి పాదయాత్ర చేయండి సార్!!

## స్ఫూర్తి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు




అవనిగడ్డ: విలక్షణమైన వ్యక్తిత్వం.. నిరాడంబరతకు మారు పేరుగా.. స్ఫూర్తి ప్రదాతగా నాటి రాజకీయాల్లో మండలి వెంకటక ృషా?రావు పలువురికి ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ చెప్పారు. మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహా సభల రూపశిల్పి దివంగత మండలి వెంకటక ృషా?రావు 92వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గాంధీక్షేత్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తొలుత వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణారావుతో కలిసి తన తండ్రి శేషావతారం మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. 1977 దివిసీమ ఉప్పెన సందర్భంగా తను విద్యార్థిగా పది రోజులు సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పారు. క ృషా?రావు మంత్రిగా కూడా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేసేవారని చెప్పారు. నేడు సేవా కార్యక్రమాలు కూడా ప్రచారం కోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫాదర్ అమల్‌రాజ్‌ను క ృషా?రావు స్మారక సేవా పురస్కారానికి ఎంపికచేయడం సముచితమని చెప్పారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఫాదర్ అమల్‌రాజ్ దివిసీమ ఉప్పెన అనంతరం నాగాయలంక కేంద్రంగా దివిసీమ సామాజిక సేవా సంస్థను స్థాపించి తన తండ్రి క ృషా?రావుతో కలిసి సహాయ, పునరావాస కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. అమల్ రాజ్ మాట్లాడుతూ తను అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి కృష్ణారావే కారణమని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి సుంకర రామక ృషా?రావు మాట్లాడుతూ తెలుగు బాషాభివ ృద్ధికి విశేష క ృషిచేశారని, ప్రపంచంలోని తెలుగు వారందర్నీ ఒక వేదిక మీదకు తీసుకురావడం కోసం ప్రపంచ తెలుగు మహా సభలను ఏర్పాటు చేశారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, గాంధీ సేవా పరిషత్ నిర్వాహకుడు గోపాలకృష్ణ మూర్తి తదితరులు ప్రసంగించారు.



# ప్రవాసాంధ్రుల సేవలు అభినందనీయం

## డిజిటల్ తరగతులను ప్రారంభించిన మంత్రి పుల్లారావు

యడ్లపాడు : రాష్ట్రంలో ఐదు లక్షల మంది విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధన అందించేందుకు ప్రవాసాంధ్రులు అందిస్తున్న సహకారం మరువలేనిదని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రవాసాంధ్రుడు ఆలోకం శ్రీరాం సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు డిజిటల్ తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. మండలంలో 12 పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు 30 శాతం నిధులు సమకూర్చిన శ్రీరామమూర్తి సేవాగుణాన్ని మంత్రి పుల్లారావు కొనియాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ రామాంజనేయులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి స్టార్ రూపంలో మార్కులు ఇవ్వనున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయగలిగితే ఆ గ్రామానికి ఏడు స్టార్లు వస్తాయని, అభివృద్ధికి ఇది ఒక సూచిక వంటిదని వివరించారు. అమెరికాలో ఏపీ అధికార ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ రాష్ట్రంలో 5 వేల డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికి రెండు వేలు పూర్తి చేశామన్నారు. ప్రవాసాంధ్రులు వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు మరింత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కరణం బల రామకృష్ణమూర్తి, ఏఎస్ రామకృష్ణ, జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, తెలుగు రైతు రాష్ట్ర



ఉపాధ్యక్షులు ఆలోకం సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరావు, ఆలోకం పెదబ్బయ్య, కట్టా శ్రీహరిరావు, నంబూరి కృష్టారావు, ఆలోకం వీరనారాయణ, ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కరుణాకర్, సర్పంచి ఆలోకం మల్లేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు నంబూరి రాజేశ్వరి, తోకల సాంబశివరావు, తోకల రాజేష్, తోకల సుబ్బారావు పాల్గొన్నారు.

# విద్యార్థుల పొట్ట కొట్టొద్దు

బాపట్ల : వ్యవసాయ శాఖలో కొందరు ఉన్నతాధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై నకిలీ పత్రాలతో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులను కాపాడుతున్నారని అఖిల భారత వ్యవసాయ విద్యార్థుల సంఘం బాపట్ల శాఖ అధ్యక్షుడు గొట్టిపాటి రవీంద్రనాథ్ ఆరోపించారు. జీవో నం.64ను రద్దు చేయాలని, వ్యవసాయ శాఖలో నకిలీ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్నవారిని తక్షణమే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల ఏజీ కళాశాలలో విద్యా ర్థులు చేపట్టిన సమ్మె రెండోరోజుకు చేరుకొంది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిజాయతీ పరులైన ఉన్నతా ధికారులతో కమిటీ వేయాలన్నారు. నకిలీ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్నవారి తాలూకూ వివరాలు పూర్తి అధారాలతో తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆధారా లను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, చంద్రమోహన్‌రెడ్డికి అందజేస్తామన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతలతో రైతులకు మేలు

రెడ్డిగూడెం: మెట్ట ప్రాంత రైతుల పాలిట సంజీవని చింతలపూడి ఎత్తిపోతల పథకమని జలవనరుల శాఖ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళ గోపాలకృష్ణ, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వై.పుల్లయ్య చౌదరి, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ ఎన్.చెన్న కేశవరావు అన్నారు.

ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు ఈ నెలలో శంకు స్థాపన చేయనున్న నేపథ్యంలో భద్రత పరమైన ఏర్పాట్లు పర్యవేక్షించడానికి వచ్చిన జిల్లా ఎస్పీ త్రిపాఠితో కలిసి నాయకులు పరిశీలించారు. మద్దులపర్వ సమీపం నుంచి వెళ్తున్న నూజివీడు బ్రాంచి కాల్వ దగ్గరలో ఎత్తిపోతల పథకానికి భూమి పూజ, పైలాన్ ఆవిష్కరణ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా స్థలాలను జిల్లా ఎస్పీ త్రిపాఠితో కలిసి వారు పరిశీలించారు. మద్దులపర్వ, ముచ్చనపల్లి గ్రామాల్లోని స్థలాలను కూడా చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతులకు శాశ్వతంగా సాగు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జల వనరులశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు చింతలపూడి ఎత్తిపోతల పథ కాన్ని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దీని ద్వారా నూజివీడు, మైలవరం, తిరువూరు, నంది గామ, గన్నవరం నియోజక వర్గాల్లో లక్షలాది ఎకరాలకు నీటి సౌకర్యం కలుగు తుందన్నారు. కార్యక్రమంలో ముచ్చనపల్లి సర్పంచి వి.రాం బాబు, నాయకులు బి.దిలీప్, పి.కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం

కడప : రిమ్స్‌కు వచ్చే ప్రజలు ఆర్టీసీ బస్ సేవలు వినియోగించుకొని ఒత్తిడి లేని ప్రయాణం చేయాలని ఆర్ఎంవో డాక్టర్ వెంకట శివ తెలిపారు. రిమ్స్‌లో ఆయన మాట్లాడుతూ.. కడప నగరం పాత బస్టాండు నుంచి రిమ్స్‌కు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని చెప్పారు. చాలా కాలంగా రిమ్స్‌కు వచ్చే రోగులు, వారి బంధువులు, సిబ్బంది నిత్యం అవస్థలు పడుతున్నారని ఆటోల్లో స్థలం సరిపోక ఒక్కరిపై ఒక్కరు కూర్చుంటూ భయం భయంగా ప్రయాణం సాగిస్తున్నారని ఇకపై ఆ సమస్య లేకుండా ఆర్టీసీ బస్సులో సులువైన ప్రయాణం చేయవచ్చని అన్నారు. రిమ్స్ నుంచి పాత బస్టాండు వరకు రూ.10 మాత్రమే చెల్లించవచ్చని అన్నారు. ప్రస్తుతం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒక్క బస్సు మాత్రమే తిరుగుతుందని కడప పాతబస్టాండు అప్సరా కూడలి, కొత్త బస్టాండు, ఇందిరానగర్‌లకు నడుపుతారని రద్దీని బట్టి బస్సుల సంఖ్య పెంచే అవకాశం ఉంటుందని ఆర్టీసీ అధికారులు అన్నట్లు ఆయన తెలిపారు.

# పోలీసులకు వారాంతపు సెలవు

## త్వరలోనే అధికారిక ప్రకటన

చిత్తూరు : పోలీసు శాఖలో వారాంతపు సెలవులు అమలులోకి రానున్నాయి. రాత్రనక, పగలనక ఠాణాల్లో విధులు నిర్వర్తించే పోలీసులకు.. ఇకపై వారంలో ఒక రోజు విశ్రాంతి లభించనుంది. ఈ ప్రతిపాదనకు సంబంధించి దస్త్రాల పరిశీలన పూర్తయ్యింది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం. గతంలో చిత్తూరు ఎస్పీగా పని చేసిన పీహెచ్‌డీ రామకృష్ణ.. జిల్లాలో పోలీసులకు సెలవుల విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన విషయం విదితమే. స్టేషన్‌లలో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ స్థాయి నుంచి పై అధికారుల వరకు వారాంతపు సెలవులు వర్తించాయి. ఆయన బదిలీ తర్వాత వారాంతపు సెలవుల విధానం క్రమంగా కనుమరుగైంది. ఇటీవల ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌బాబు, చిత్తూరు అదనపు ఎస్పీ రాధిక సిబ్బందికి వారాంతపు సెలవుల అంశంపై దృష్టి సారించారు. పోలీసులు వారి కుటుంబాలతో సంతోషంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, విధులకు న్యాయం చేయగలరని భావించారు. దీంతో వారాంతపు సెలవుల ఫైళ్లను సిద్ధం చేయగా.. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

## మొదటి పేజీ తరువాయి

# ఆ ఒక్కటి చాలు...

అనుసంధానం, పరస్పర ఆధారితం అయిన 21వ శతాబ్దపు ప్రపంచం ఉగ్రవాదం నుంచి వాతావరణ మార్పుల వరకు అనేక సవాళ్ళను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ చెప్పారు. చర్చలు జరపడం ఆసియాలోని అతి ప్రాచీన సంప్రదాయమని, ఈ సమస్యలకు పరిష్కారాలు చర్చల ద్వారా లభిస్తాయని తనకు నమ్మకం ఉందని తెలిపారు. లోతుగా పాతుకుపోయిన మతపరమైన మూస పద్ధతులను, ప్రతికూల అభిప్రాయాలను తొలగించేందుకు చర్చలు మాత్రమే మార్గమని స్పష్టం చేశారు. ఈ మూస పద్ధతులు, అభిప్రాయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల మధ్య విభజనను సృష్టిస్తున్నాయన్నారు. దేశాల మధ్య ఘర్షణ బీజాలు నాటుకోవడానికి ఇవే కారణమన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధుడు, భక్త ప్రహ్లాదుడు వంటివారు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించారన్నారు. భారతీయులు ఈ ధర్మాన్ని ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు దీనిని కొనసాగిస్తున్నారని తెలిపారు. పర్యావరణం పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి వ్యక్తి ప్రకృతిని పరిపుష్టం చేయాలన్నారు. ప్రకృతిని దోచుకోకూడదని తెలిపారు.

## నాకు ఓటేసిన అందరికీ కృతజ్ఞతలు

జరిగిందని, అనుకున్న దాని కంటే తాను ఎక్కువే సంతృప్తి పొందానని ఆయన పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన ఎం.వెంకయ్యనా యుడును ఆయన అభినందించారు. కొత్త బాధ్యతల్లో ఆయన చక్కటి ప్రతిభను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నానని అన్నారు . కాగా, గెలుపు-ఓటమిలు ఎలా ఉన్నా సిద్ధాంతాల విషయంలో విపక్షాలు రాజీపడవని, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ రహిత భారత్ బీజేపీ పగటికల

అన్నారు. గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌తో పాటు ఛండీగఢ్, భోపాల్, ముంబై, ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయాల వెలుపల నిరసనలకు దిగారు. గట్కోపర్‌లోని ముంబై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంలోకి పువ్వులు విసిరి వినూత్న తరహాలో తమ నిరసన తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## 13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు

ఎన్నికల్లో 771 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 760 ఓట్లు చెల్లుబాటు కాగా, 11 ఓట్లు చెల్లలేదు. వెంకయ్య ఎన్నికను రాజ్యసభ కార్యదర్శి అధికారికంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, గోపాలకృష్ణ గాంధీ, మురళీధర్ రావు వెంకయ్యకు అభినందనలు తెలియజేశారు. 1942, జూలై 1 న నెల్లూరు జిల్లాలోని చవటపాలెం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో రంగయ్య, రమణమ్మ దంపతులకు వెంకయ్యనాయుడు జన్మించారు. 1978లో తొలిసారిగా ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. 1980 నుంచి శాసనసభలో భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేతగా వ్యవహరించారు. 1983లో మళ్ళీ అదే స్థానం నుంచి రెండో పర్యాయం శాసనసభ్యుడుగా ఎన్నికై 1985 వరకు కొనసాగారు. వెంకయ్యనాయుడు 1996 నుంచి 2000 వరకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. 1999లో వాజ్‌పేయి మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 1998, 2004, 2010లో రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 2002లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. 2014లో నరేంద్రమోదీ మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టారు. దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధిలో వెంకయ్యనాయుడు కీలక పాత్ర పోషించారు. భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన మూడవ తెలుగు వ్యక్తిగా వెంకయ్యనాయుడు నిలిచారు.

### వెంకయ్య స్వగ్రామంలో సంబరాలు

భారత ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నిక కావడం పట్ల నెల్లూరులోని ఆయన స్వగ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భారీ ఆధిక్యంతో వెంకయ్య గెలుపొందడంతో వెంకటాచలం మండలంలోని చవటపాలెం గ్రామ ప్రజలు టపాసులు కాల్చి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. శ్రీరామపురంలోని ఆలయాల్లో పూజలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. నెల్లూరు భాజపా కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు.

ఈ రోజు ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఓటింగ్ జరగ్గా.. ఫలితం వెలువడడానికి కొన్ని గంటల ముందునుంచే గ్రామస్థులు టీవీలకు అతుక్కుపోయారు. ఫలితం ప్రకటించగానే వారంతా సంబరాల్లో మునిగితేలారు. మొత్తం 771 ఓట్లు పోలవ్వగా.. వాటిలో 11 ఓట్లు చెల్లలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వెంకయ్య 516 ఓట్లు సాధించారు. ప్రత్యర్థి, యూపీఏ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై 272 ఓట్ల మెజార్టీతో గెలుపొంది వెంకయ్య జయభేరి మోగించారు.

# కరి.. బెదరి!



ఖరగ్‌పూర్ : మిడ్నాపూర్ సదర్‌లోకి ప్రవేశించ బోయిన 30కి పైగా ఏనుగుల గుంపును లాల్‌ఘడ్ వైపునకు తరిమివేశారు. ఇవి నయాగ్రామ్, ఝూడ్‌గ్రామ్, లాల్‌ఘడ్ అడవులను దాటి కంసావతి నదిలో ఈదుతూ మిడ్నాపూర్ సదర్‌లోకి ప్రవేశించబోయాయి. స్థానికులు భాజాలు వాయిస్తూ బెదరగొట్టి వీటిని లాల్‌ఘడ్ అడవుల్లోకి తరిమారు. అయినా ఇవి ఎప్పుడైనా తిరిగి రావచ్చని వనవిభాగపు అధికారులు హెచ్చరికలు జారీచేశారు. స్థానికులను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

## తుమ్మ చెట్ల తొలగింపు పనుల్లో వైగో

చెన్నై : నగర శివారులోని నల్ల తుమ్మచెట్లను కార్యకర్తలతో కలిసి ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో తొలగించారు. భూగర్భ జల మట్టం తగ్గించే ఈ చెట్లను తొలగించాలంటూ గతంలో వైగో మద్రాసు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దీనిపై కోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తిరుమళిసైలో హైవే హోటల్ వద్ద ఏడెకరాల విస్తీర?ంలో ఉన్న చెట్లను తొలగించే పనులను కార్యకర్తలతో కలిసి వైగో చేపట్టారు. ఆయన వెంట పార్టీ ఉప ప్రధానకార్యదర్శి మల్లై సత్య తదితరులు ఉన్నారు.

## ఇ-సేవా కేంద్రాలకూ విస్తరిస్తే మేలు

విల్లివాక్కం : ఒకే రోజులో కొత్త విద్యుత్తు కనెక్షన్‌కి దరఖాస్తు అందజేసే పథకాన్ని ప్రభుత్వ ఇ-సేవా కేంద్రాలలో అందు బాటులోకి తీసుకొస్తే బాగుంటుందని పలువురు వినియోగదారులు ఎదురు చూస్తున్నారు. కొత్తగా విద్యుత్తు కనెక్షన్ కోసం విద్యున్మండలి కార్యాలయాలకు వెళ్తున్న ప్రజలను అక్కడి సిబ్బంది తిప్పిస్తున్నారు. దీనివల్ల మండలి ఆదాయానికి కూడా గండి పడుతోంది. ఈ నేపథ్యంలో విద్యుత్తు వినియోగ పరికరాల నుంచి 100 అడుగుల దూరంలో ఉన్న గృహాలకు ఒకే రోజులో కనెక్షన్ ఇచ్చే పథకాన్ని మండలి ఇటీవల ప్రవేశ పెట్టింది. కనెక్షన్ కోసం మండలి వెబ్‌సైట్, శాఖా కార్యాలయాలలో నేరుగా దరఖాస్తు అందజేయవచ్చు. ఇ - సేవా కేంద్రాలలో కూడా దరఖాస్తులు చేసుకునే సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా నెలలోనే 9 వేల కనెక్షన్‌లు ఇచ్చారు. ఇలా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కొందరికి వెబ్‌సైట్‌లో ఎలా దరఖాస్తు చేయాలో తెలియడం లేదు. చాలామంది ఇంజినీర్లు వివరాలు వెల్లడించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల ఇ - సేవా కేంద్రాలలోనూ ఈ పథకానికి దరఖాస్తు అందజేసే సౌకర్యాన్ని మండలి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

# పైపులైను మరమ్మతులకు రూ. 66.98 కోట్లు

విల్లివాక్కం : ఉత్తర చెన్నై థర్మల్ విద్యుత్తు కేంద్రంలో వ్యర్థాలను బయటికి పంపుతున్న పైపులను పునరుద్ధరించడానికి రూ. 66.98 కోట్లు కేటాయించినట్టు హరిత ట్రైబ్యునల్‌కి విద్యున్మండలి నివేదిక దాఖలు చేసింది. చెన్నై సమీపంలోని ఈ ఉత్పత్తి కేంద్రంలో బూడిద వ్యర్థాలను పైపుల ద్వారా బయటికి పంపుతున్నారు. వీటి లీకేజీ కారణంగా వ్యర్థాలు కొట్రలై, బహింగ్‌హాం నదులలో కలుస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి.

పైపులను బాగు చేయాలని, నదిలో పోసిన వ్యర్థాలను తొలగించాలని కోరుతూ రవి కుమార్ అనే వ్యక్తి జాతీయ హరిత ట్రైబ్యునల్ బెంచిలో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయమూర్తి జ్యోతిమణి, సభ్యుడు రావ్‌లతో కూడిన బెంచి సమక్షంలో ఇది విచారణకు వచ్చింది. విద్యున్మండలి సమర్పించిన నివేది కలో... మొదటి ప్లాంట్‌లో బూడిద బయటకు పంపడానికి ఉపయోగిస్తున్న 25 కిలో మీటర్ల పైపు మరమ్మతులకు గురయిందని తెలిపింది. దీన్ని సరి చేయడానికి రూ. 66.98 కోట్లు కేటాయించినట్టు పేర్కొంది. 18 నెలలో పనులు పూర్తి చేస్తామని తెలిపింది. ట్రైబ్యునల్ తరఫున నియమించిన అడ్వొకేట్ కమిషనర్ న్యాయవాది లక్ష్మి ఓ నివేదిక దాఖలు చేశారు. అందులో ఆరు అడుగులున్న కొట్రాలం, బహింగ్‌హాం నదులలోతు బూడిద వ్యర్థాల వల్ల అర అడుక్కి తగ్గిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో బూడిద వ్యర్థాలను సక్రమంగా తొలగించలేదని తెలిపారు. అనంతరం న్యాయమూర్తులు జారీ చేసిన ఉత్తర్వులలో.... ఈ కేంద్రం వల్ల ఏర్పడిన సమస్యల పరిష్కారానికి గాను కమిటీ నియమించారు.

# ప్రభుత్వ భవనాల ప్రారంభం



చెన్నై : రాష్ట్రంలో పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన కార్యాలయాలకు నిర్మించిన భవనాలను ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుచ్చి జిల్లా శ్రీరంగం, తిరువెరుంబూర్‌లలో రూ.60 లక్షల చొప్పున నిధులతో నిర్మించిన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాలను తొలుత ఆరంభించారు.రిజిస్ట్రేషన్ల శాఖ తరఫున కృష్ణగిరి జిల్లా రాయకోట్టైలో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని కూడా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.సి.వీరమణి, బాలకృష్ణారెడ్డి, అదనపు ప్రభుత్వ కార్యదర్శి హన్స్‌రాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు. రామనాథపురం ధనుష్కోటిలో రూ.8 కోట్లు, మారియూర్‌లో రూ.3.90 కోట్ల వ్యయంతో నిర్మించిన చేపల అన్‌లోడింగ్ కేంద్రాలను కూడా పళనిస్వామి ప్రారంభించారు. ధనుష్కోటిలోని కేంద్రం ద్వారా 2 వేల మంది, మారియూర్‌లో 1,700 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా ఉపాధి పొంద నున్నారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

వీటితో పాటు చెన్నై పశు వైద్య కళాశాలలో రూ.6.48 కోట్ల వ్యయంతో నిర్మించిన మూల కణాల పరిశోధన, పునర్ వ్యవస్థీకరణ కేంద్రం భవనం, తంజావూరు జిల్లా ఒరత్త నాడులోని పశువైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో రూ.1.94 కోట్లతో నిర్మించిన పశుగ్రాసం భద్రతా విభాగం భవనం, కోయం బత్తూరులోని డెయిరీలో రూ.1.13 కోట్లతో నిర్మించిన పాల పౌడర్ సేకరణ గిడ్డంగి, చెన్నై అడయారు ఇందిరా నగర్‌లో రూ.56 లక్షలతో నిర్మించిన ఆధునిక ఆవిన్ పార్లర్ కూడా పళనిస్వామి ప్రారంభించిన వాటిలో ఉన్నాయి.

# 10 నుంచి బీఎమ్సీ ఆధ్వర్యంలో పోటీలు

బ్రహ్మపుర : బ్రహ్మపుర నగరపాలక సంస్థ (బీఎమ్సీ) స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి నగరంలో వివిధ చోట్ల వివిధరకాల పోటీలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఎమ్సీ ఉపకమిషనర్ సౌరేంద్రకుమార్ రౌత్రాయ్ తెలిపారు. ఈ నెల 31న వేడుకలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో 10వ తేదీన బిజుపట్నాయక్ కల్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు మహిళా కార్పొరేటర్లు, బీఎమ్సీ మహిళా ఉద్యోగులకు మధ్య రంగవల్లికల పోటీ, తర్వాత అంత్యాక్షరి పాటల పోటీ నిర్వహిస్తామన్నారు. 16న బీఎమ్సీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు, అదే రోజున బ్రహ్మపుర స్టేడియంలో మీడియా, కార్పొరేషన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉంటుందని, తర్వాత మహిళా కార్పొరేటర్లు, మహిళా ఉద్యోగులకు మధ్య మ్యూజికల్ ఛైర్ పోటీలు జరగనున్నామని ఉపకమిషనర్ రౌత్రాయ్ తెలిపారు. 17న ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక బ్రహ్మపుర స్టేడియంలో సీనియర్ సిటిజనులకు నడక పోటీ, మధ్యాహ్నం దివ్యాంగులకు ట్రైసైకిల్ రేస్ పోటీ, 18వ తేదీన 4 నుంచి 7వ తరగతి విద్యార్థులకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు దేశభక్తి, ఆధ్యాత్మిక పాటల పోటీలు నిర్వహించనున్నామని రౌత్రాయ్ పేర్కొన్నారు. 19న స్టేడియంలో ఉదయం పది గంటలకు మేయర్ జట్టు, కమిషనర్ జట్ల మధ్య ఫుట్‌బాల్ పోటీ, 21న బెస్ట్ టాక్స్ కలెక్టర్, బెస్ట్ జమాదార్, బెస్ట్ స్వీపర్‌లను ఎంపిక ప్రక్రియ ఉంటుందని చెప్పారు.

23న పాఠశాలల విద్యార్థులకు విజ్ఞాన ప్రదర్శన పోటీ, 27న బ్రహ్మపుర స్టేడియం నుంచి మినీ మారథాన్ నిర్వహించనున్నట్లు ఉపకమిషనర్ రౌత్రాయ్ చెప్పారు. 31న స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమిపూజలు, బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమాలుంటాయని రౌత్రాయ్ తెలిపారు. ఆయా పోటీల్లో అందరూ ఉత్సాహంగా పోటీపడాలని, స్నేహపూరిత వాతావరణంలో ఆడుతూ ప్రతిభ చాటాలని రౌత్రాయ్ అన్నారు.

# అప్రమత్తతతోనే స్వైన్‌ఫ్లూ నుంచి రక్షణ

## వైద్యుడు సి.ఆర్.దాస్

భువనేశ్వర్ : సాధారణంగా వర్షాకాలంలో హెచ్-1, ఎన్-1 వైరస్‌తో స్వైన్‌ఫ్లూ వ్యాధి ప్రబలుతుందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని కేపిటల్ ఆసుపత్రి సంచాలకుడు డాక్టర్ సి.ఆర్.దాస్ తెలిపారు.

ఆయన విలేఖ రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఏడాది ఇంతవరకు 18 మందికి స్వైన్‌ఫ్లూ సోకిందని, గురువారం 10 మంది రోగుల రక్తనమూనాలు పరీక్షించగా 10 మందిలో అయిదుగురికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఈ సీజన్‌లో ప్రజలు రద్దీ ప్రాంతాల నుంచి వీలైనంతమేర దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని, బయటకు వెళ్లే సమయంలో ముఖానికి రూమాలు, లేక మాస్కులు కట్టుకోవాలని సూచిం చారు. స్వైన్‌ఫ్లూ వ్యాధి ప్రారంభ దిశలో జలుబు, జ్వరం వస్తుందని, కాళ్లు, చేతులు, శరీరంలో నొప్పి అనిపిస్తుందని, వాంతులు, విరో చనాలు అవుతాయని తెలిపారు. ఈ లక్ష ణాలు కనిపించగానే వైద్యున్ని సంప్రదించాలన్నారు. రోడ్లపై వూయకూడదని, దగ్గినా, తుమ్మినా ముఖం గుడ్డ అడ్డం పెట్టుకోవాలని చెప్పారు.

# రెవెన్షాలో ఎన్నికలు నిర్వహించాలి: డీఎస్ఓ ఆందోళన

కటక్ : రెవెన్షా వర్సిటీలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తూ డీఎస్ఓ కార్యకర్తలు, విద్యార్థులు వర్సిటీ ఉపకులపతి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపకులపతి పి.సి.షడంగికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఓ రెవెన్షా కమిటీ కార్యకర్త అమరేందు మహంతి మాట్లాడుతూ విద్యార్థి సంఘాల ఎన్నికలు విద్యార్థుల హక్కు అని, ఉపకులపతి ఎన్నికలు రద్దు చేస్తామని ప్రకటించడం ప్రజాస్వామ్యానికి విఘాతమని పేర్కొన్నారు. వర్సిటీలో ఉన్న కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చుతూ విద్యార్థుల నుంచి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## ఆరోగ్య భారత్ నిర్మాణమే లక్ష్యం

### డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ శశిబాల సింగ్




తిరుపతి : ఆరోగ్య భారత్ నిర్మాణమే పౌరుల లక్ష్యం కావాలని, చైతన్యంతో ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్(లైఫ్ సైన్సెస్) డాక్టర్ శశిబాల సింగ్ పిలుపునిచ్చారు. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో న్యూ హారిజాన్స్ ఇన్ ఎక్సర్‌సైజ్ అండ్ హెల్త్ అనే అంశంపై రెండురోజుల జాతీయ కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ఎస్వీయూ జంతుశాస్త్ర విభాగం, స్విమ్స్ ఫిజియోథెరపీ విభాగం, భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ(డీఆర్‌డీఓ)లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శశిబాల సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో అధిక జనాభాతో పాటు మానవ ఆరోగ్య సమస్యలు అధికమేనని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పనిభారం, ఒత్తిడి కారణంగా ఆరోగ్య సమస్యలు అధికమౌతున్నాయన్నారు. భారతీయులు కోట్లాది రూపాయలను వివిధ వ్యాధుల చికిత్సలకు వినియోగిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరి ఆరోగ్య పరిరక్షణ వారి చేతుల్లోనే ఉందని, చికిత్స కంటే నివారణ ఎంతో ప్రధానమన్నారు. ఆర్యోగ సంరక్షణలో వ్యాయామం, పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. క్రమం తప్పక వ్యాయామం చేయడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. సరళమైన నడక, సైక్లింగ్ వంటి వ్యాయామ పద్ధతులు క్రమం తప్పకుండా అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్వీయూ రెక్టార్ ఆచార్య భాస్కర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వ్యాయామంపై ప్రజలకు ఎంతో అవగాహన, ప్రాధాన్యత ఉందన్నారు. కార్యశాల కన్వీనర్ ఆచార్య సత్యవేలు రెడ్డి మాట్లాడుతూ ఎస్వీయూలో విశిష్ట ప్రాధాన్యత కలిగిన వర్క్‌షాపుల్లో ప్రస్తుత వర్క్‌షాప్ నిలుస్తుందన్నారు. మానవ జీవితంలో వ్యాయామ ప్రాధాన్యతను ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ వీసీ ఆచార్య ఉదయగిరి రాజేంద్ర, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్బయ్య, డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు మధుసూధన్ పాలు, ఏక్తా ఖాన్డేల్‌వాల్, విశాల్ బన్సాల్, ఆచార్య ఉషారాణి, డాక్టర్ కిషోర్, డాక్టర్ చెన్నయ్య, అధ్యాపకులు నీరజ, జాకోబ్‌దాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

### పారిశ్రామిక శిక్షణకు

## దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి : జిల్లాలో ఈ ఏడాది రెండో విడతలో ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో, ఐటీఐలలో చేరేందుకు ఆసక్తి గల నిరుద్యోగ యువతీయువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రధానాధికారి, కన్వినర్ పి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో లభించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15వతేదీ సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐలలో చేరదలచిన వారు 17వ తేదీలోపు, ప్రైవేటు ఐటీఐలలో చేరదలచినవారు ఈ నెల 18న.. వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు. ఇంటర్వ్యూలకు ఎలాంటి కాల్‌లెటర్లు, ఎస్ఎంఎస్‌లు పంపబోమన్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### గుంటూరును

## ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి



గుంటూరు: రాజధాని జిల్లా కేంద్రమైన గుంటూరును ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నగర అభివృద్ధి, రహదారుల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణం ప్రణాళికలకు సంబంధించిన కమిటీతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశిధర్ మాట్లాడుతూ పరిస్థితులకు అనుగుణంగా పెరిగిన వాహనాల వినియోగంతో నగరంలో ట్రాఫిక్, పాదచారులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా ప్రణాళికలను రూపొందించాలన్నారు. విస్తరించనున్న రహదారులు ట్రాఫిక్‌కు అంతరాయం లేనివిధంగా, ద్విచక్ర వాహనాలకు, కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పించటంతో పాటు పాదచారుల నడకకు అనువైన విధంగా మార్గాలను చేపట్టాలని సూచించారు. వినియోగంలో ఉన్న రహదారులు ఇరుకుగా మారి వాహన చోదకులకు, ప్రజలకు ఇబ్బందులుగా ఉన్నాయన్నారు. డ్రెయినేజీ సమస్య కూడా అధికంగా ఉందని, సమస్యల నివారణపై యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. నగరాన్ని ఆహ్లాదభరితమైన, కాలుష్య రహిత వాతావరణంలో, హరిత వనాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దటానికి తయారుచేసిన ప్రణాళికలు వీలైనంత త్వరలో ఆచరణలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. నగరంలోని కొరిటెపాడు, గుజ్జనగుండ్ల చెరువులను ఆధునికీకరించటానికి రూపొందించిన ప్రణాళికలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. చెరువులు చుట్టుపక్కల పిల్లల పార్కులు, వయోవృద్ధులకు కాలిబాటలు, యువతకు అవసరమైన, ఉత్తేజ భరితమైన విధంగా ఆటస్థలాలు, వ్యాయామ శాలలు ఉండాలన్నారు. ప్రజలకు ఆనందాన్ని కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఓపెన్ ఎయిర్ థియేటర్లు, ఫుడ్‌కోర్టుతో నిర్మించి అందుబాటులోకి తేనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో నగర కమిషనర్ చల్లా అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మధురానగర్‌లో 15న

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విజయవాడ : మధురానగర్ రత్నాగార్డెన్స్‌లో ఈ నెల 15న ఎస్పీ శ్రీనివాస్ యాదవ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 10వ వార్షిక శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని 45వ డివిజన్ కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. శుక్రవారం మధురానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. ముందుగా కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ మాట్లాడుతూ పదేళ్లుగా కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా మధురానగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కృష్ణస్వామి అమ్మవారు విచ్చేస్తున్నారని తెలిపారు. గౌరవ అతిథులుగా బొండా ఉమామహేశ్వరరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఉపమేయర్ గోగుల రమణారావు తదితరులు హాజరవుతారని ఆత్కూరి రవికుమార్ తెలిపారు. నిర్వాహకులు ఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మధ్యాహ్నం 12 గంటలకు దాదాపు 5వేల మందికి అన్నసమారాధన జరుగుతుందని తెలిపారు.

సాయంత్రం 5 గంటలకు ఉట్టి కొట్టుట, 6 గంటలకు మధురానగర్ ప్రధాన రహదారిపై గంగిరెద్దుల ఆట, చక్కభజన, కోలాటం, సంగీత కచేరి, నాగిని, కోయడ్యాన్స్, కర్రసాము, కూచిపూడి నృత్యాలు జరుగు తాయన్నారు. రాత్రి 8 గంటలకు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేస్తామన్నారు. మధురా నగర్ వాసులు కృష్ణాష్టమి వేడుకలను విజయ వంతం చేయాలని శ్రీనివాస్‌యాదవ్ కోరారు.

## మురికి కూపాలుగా వాల్వ్ గుంతలు

జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో ఉపరితల జలాశయాలకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన వాల్వ్ గుంతలు మురికి కూపాలుగా మారాయి. మరికొన్ని చోట్ల చెత్త కుండీలను తలపిస్తున్నాయి. పట్టణం మొత్తం నీరు ఒక ప్రణాళికతో సరఫరా చేసేం దుకు అక్కడక్కడా వాల్వులు ఏర్పాటు చేశారు. వీటికి ఏర్పాటు చేసిన సంపులు మురికి కూపాలుగా మారాయి. కొన్నిచోట్ల వాల్వుల నుంచి లీకవుతున్న నీరు సంపులోకి చేరి నిల్వ ఉంటోంది. చాలా కాలంగా ఉన్న వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు నీటిలో చేరుతున్నా పట్టించుకోవడంలేదు. నీళ్లు నిండుగా ఉండడంతో పందులు, కుక్కలు ఈ నీటిలోనే తిరుగుతూ కలుషితం చేస్తున్నాయి. మూడు రోడ్ల కూడలిలో ఉన్న వాల్వు గుంత చెత్త కుండీకంటే దారుణంగా మారింది. పాత బస్టాండ్ కూడలిలో ఉన్న గుంతలో వ్యర్థాలు తేలియాడుతున్నాయి. ఇలా కలుషితమైన నీటిని ఉపరితల జలాశయాలకు సరఫరా చేస్తే రోగాలు వచ్చే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వాల్వులు ఉన్న సంపులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముద్రగడ మౌన నిరసన



కిర్లంపూడి : శాంతియుతంగా గాంధేయ మార్గంలో చేయాలనుకుంటున్న పాదయాత్రను పోలీసులు అడ్డగించడాన్ని నిరసిస్తూ మౌనంగా నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించినట్లు మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం తెలిపారు. పాదయాత్రను పోలీసు అధికారులు అడ్డగించడంతో వెనుతిరిగి నివాసంలోకి చేరుకున్న ముద్ర గడ ఐకాస, కాపు సంఘాల నాయకులతో ఐదు నిమిషాల పాటు మాట్లా డారు. రెండు నెలల కిందటే ముఖ్యమంత్రికి పాదయాత్ర విషయమై స్వయంగా లేఖరాసి, పాదయాత్ర సాగే గ్రామా లకు సంబంధించి రూట్ మ్యాప్‌ను కూడా పంపించామన్నారు. తానేమీ దొంగచాటుగానో, దొడ్డిదారినో పాదయాత్ర చేయాలను కోవడం లేదన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రోజంతా మౌన నిరసన కార్యక్రమం నిర్వహిం చాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి కాపు జాతికి ఇచ్చిన హామీని గుర్తుచేయాలనే ఒకే ఒక ఆలోచనతో శాంతియుత మార్గంలో పాదయాత్ర చేస్తున్నామన్నారు.అనంతరం ఐకాస, కాపు సంఘాల నాయకులతో కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

### ఏపీ వ్యవసాయశాఖ సలహాదారులు విజయ్‌కుమార్

నారావారిపల్లి : ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు లాభసాటిగా ఉంటుందని ఏపీ వ్యవసాయశాఖ సలహాదారులు కో-వైఎస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్ అన్నారు. చంద్రగిరి మండలం కందులవారిపల్లి పంచాయతీలోని నారావారిపల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ పంటపొలాలకు సేంద్రీయ ఎరువులను వినియోగిస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. రసాయన ఎరువుల వాడకం వల్ల పంటపొలాలు తమశక్తిని కోల్పోతాయన్నారు. దీంతో పంటల ఫలసాయం, దిగుబడులు తగ్గిపోతాయన్నారు. ప్రధానంగా గోమూత్రం, పశువుల పేడ ఎరువులను పంటపొలాలకు ఉపయోగించాలన్నారు. గ్రామ సర్పంచి పాశం చంద్రకుమార్‌నాయుడు, డీపీఎం శంకర్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి శంకర్‌లాల్‌నాయక్, ఏవో కల్యాణ్‌బాబు, సీఆర్పీ వెంకటనారాయణ, సీఏ శ్రీదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి

కాకినాడ : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. సెప్టెంబరు 1వ తేదీ వరకూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండనుంది. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, అభ్యర్థులు కుల, మత, భాషా ద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. మసీదులు, చర్చిలు, దేవా లయాలను ఎన్నికల ప్రచారానికి, సమావేశాలకు వినియోగించరాదని ఆదేశించారు. అసత్య ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేయకూడదని సూచించారు. లౌడ్ స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకూ అనుమతిస్తారని తెలిపారు.

ఎన్నికల తేదీకి 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని ఆదేశించారు. లౌడ్ స్పీకర్లు, సభలు, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం నుంచి కాకినాడలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది. అభివృద్ధి పనులు, కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని సూచించారు.

## కె.విశ్వనాథ్‌కు ఘన సత్కారం



తిరుపతి : దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ డాక్టర్ కె.విశ్వనాథ్‌ను తిరుపతి ఫిలిం సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.తిరుపతి పర్యాటనకు విచ్చేసిన ఆయనను స్థానిక ప్రైవేట్ హోటల్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భగా ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో తమ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని విశ్వనాథ్ కోరామన్నారు. కార్యక్రమంలో ఫిలిం సొసైటీ కార్యదర్శి శేషగిరిరావు, అధ్యక్షుడు గురివిరెడ్డి, కోశాధికారి బుజ్జిబాబునాయుడు, సభ్యులు శాంతివాణి, అనుసూయ, మేరిజాయ్ తదితరులు పాల్గొన్నారు. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను తన చిత్రాల ద్వారా ప్రపంచ వ్యాప్తం చేసిన ప్రముఖ సినీ దర్శకుడు విశ్వనాథ్‌ను తిరుపతి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో సత్కరించనున్నట్లు ఆ సమాజ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజేయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక భీమాస్ రెసిడెన్సీ హోటల్లో సాయంత్రం 5గంటలకు సత్కార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఉపకులపతి ఆచార్య మురళీధర్ శర్మ విచ్చేస్తారని తెలిపారు.

ఇస్కాన్‌ను సందర్శించిన కళాతపస్వి

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఇస్కాన్ హరేకృష్ణ కమల మందిరాన్ని శుక్రవారం రాత్రి ప్రముఖ దర్శకులు కళాతపస్వి, పద్మశ్రీ కె.విశ్వనాథ్ సందర్శించారు.

ఆలయంలో నిర్వహించిన స్వామివారి వూంజల సేవలో ఆయన పాల్గొన్నారు.

అనంతరం ఆయనను ఇస్కాన్ అధ్యక్షులు రేవతి రమణ్‌దాస్, పీఆర్వో లీలా పారాయణదాస్ తదితరులు స్వామి వారి తీర్థప్రసాదాలు, భగవద్గీత అందజేశారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలించండి

### జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు : సీపీవో వ్యవస్థ పనితీరును గుర్తించి.. లాభనష్టాల అంశాన్ని అన్వేషించి.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు అన్నారు. పోలీసు అతిథి గృహంలో 16 మంది కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీపీవో వ్యవస్థను ఇదే స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి అందరి అభిప్రాయాలు అవసరమని తెలిపారు. ప్రస్తుతం విజయవంతంగా సాగుతోందని, ఈ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా అమలుకు అధికారులు కృషి చేస్తున్నారని, వాటిపై జిల్లా నుంచి మన అభిప్రాయం ప్రభుత్వానికి వెళ్లాల్సి ఉందన్నారు.

ప్రస్తుతం సీపీవోలు స్వచ్ఛందంగా ముందు కొచ్చి సేవలు అందిస్తున్నారని, వారికి శాఖ తరఫున ఎలాంటి సహకారం అందిస్తే బాగుంటుందో సలహా కోరారు. సీపీవో వ్యవస్థలో లోటుపాట్లు ఉన్నా వాటిని గుర్తించాలని తెలి పారు. కార్యక్రమంలో తిరుపతి ఎస్పీ అభిషేక్‌మొహంతి, చిత్తూరు అదనపు ఎస్పీ రాధిక, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

### త్రిముఖ వ్యూహంలో

## చిక్కిపోతున్న ఎర్రకూలీలు

### - స్మగ్లర్లను పట్టుకోవడమే తరువాయి


రైల్వేకోడూరు : చల్లటి వాతావరణవేళ మెల్లిగా ఎర్రచందనం చెట్లను నరికి నాలుగు డబ్బులు సంపాదించాలనుకుని మేస్త్రీలను నమ్ముకుని శేషాచలం అడవుల్లోకి అడుగుపెడుతున్న కూలీలకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఓ వైపునుంచి పోలీసులు, మరో వైపు నుంచి అటవీశాఖ, ఇంకో వైపునుంచి కార్యదళం(టాస్క్‌ఫోర్స్) చుట్టుముట్టడంతో అంతా చిక్కిపోతున్నారు. అడవులనుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నవారిని రవాణా మార్గాల్లో కాపుగాసి పట్టేస్తున్నట్లు రాజంపేట డీఎఫ్‌వో ఖాదర్‌వలి, కోడూరు రేంజర్ నయీంఅలీ పేర్కొన్నారు. మండల పరిధిలోని వై.కోట క్రాస్‌రోడ్డు వద్ద మాటువేసి బస్సులు, ఇతర వాహనాలలో ప్రయాణిస్తున్న ఇరవై%మంది కూలీలను అదుపులోకి తీసుకున్నట్లు వారు చెప్పారు. వీరిలో ఎనిమిదిమంది తమిళనాడుకు చెందినవారుకాగా మరో పన్నెండుమంది ఆళ్లగడ్డకు చెందినవారిగా గుర్తించినట్లు చెప్పారు. శేషాచలం అడవుల్లోకి అడుగు పెట్టేవారెవ్వరూ తమనుంచి తప్పించుకోలేరని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఉప్పందిస్తున్న పాతనేరగాళ్లు

అడవుల నుంచి పారిపోయినవారు ఏమార్గంలో ఎక్కడెక్కడికి ప్రయాణిస్తున్నారు, ఎలా తప్పించుకుంటారనే విషయాలను వూహించడం ఎవరికైనా కష్టమే. అయితే ఈ మూడు శాఖల అధికారులు సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. మొదటగా దొరికిన నిందితులను తమదైన పద్ధతిలో విచారించడంతో వారు తమను ఎవరు ఇక్కడికి తీసుకువస్తున్నారు, గతంలో ముద్దాయిలుగా ఉన్నవారితో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే విషయాలను చెప్పేస్తున్నారు. పాత నేరగాళ్లను పట్టుకుని కూపీ లాగడంతో డొంకంతా కదలిపోతోంది. దొరికినవారిని దొరికినట్లు పట్టేస్తుండడంతో వారి వెనకాలే వస్తున్న నిందితులందరి సమాచారం అధికారులకు చేరిపోతోంది. ఎర్రచందనం పరిరక్షణకోసం ప్రజలు కూడా సహకరిస్తే మరింత ఫలితాలను సాధిస్తామని అధికారులు అభిప్రాయపడుతున్నారు. కూలీలను పట్టుకోవడం ముగియగానే వారిని ఇక్కడకు పిలిపించినవారిపై దృష్టిసారిస్తామని, స్మగ్లర్లను కూడా పట్టుకుంటామని డీఎఫ్‌వో వివరించారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



తిరువూరు : ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తూ జరిగే అక్రమ రవాణాను కట్టడి చేయటానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. తిరువూరు ఠాణాలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పకడ్బందీగా అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. వ్యాపార దృక్పథంతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తూ పట్టుబడితే మాత్రం నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయటంతో పాటు రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. ఇసుక తరలింపు వ్యవహారంలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

తెలంగాణకు ఇసుక అక్రమంగా తరలిపోకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇసుక తరలించే ట్రాక్టర్లకు జీపీఎస్ విధానం చేపట్టే ఆలోచన సైతం ఉందని పేర్కొన్నారు. గుట్కా, పాన్‌మసాల, గంజాయి వంటివి విక్రయిస్తూ పట్టుబడితే మాత్రం మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని సూచించారు. వినాయకచవితి పర్వదినం నేపథ్యంలో రసాయ నాలతో తయారు చేసిన భారీ విగ్రహాలకు బదులు మట్టితో తయారు చేసిన బొమ్మ లను వినియోగిస్తే పర్యావరణ సమతుల్యం కాపాడేందుకు వీలుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించటానికి స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు పత్రికలు సైతం కీలకంగా వ్యవహరించాలని సూచించారు. చైన్‌స్నాచింగ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ల చోరీ వంటి ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ సత్యనారాయణ, ఎస్సై సురేశ్ పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### స్థిరాస్తికి భరోసా

స్థిరాస్తి రంగ నియంత్రణకు, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కొత్త నిబంధనలు స్థిరాస్తి కొనుగోలుదారులకు మోసాలు జరుగకుండా భరోసా కల్పిస్తున్నాయి. ఈ రంగంలో మోసాలను అరికట్టడానికి నిబంధనలను కట్టుదిట్టం చేస్తూనే, వ్యాపారాభివృద్ధికి దోహదపడటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే స్థిరాస్తి నియంత్రణ చట్టాన్ని (రెరా) తెచ్చిన కేంద్రం వీటిని రాష్ట్రాలు అమలు చేయడానికి మూడు నెలల వ్యవధి ఇచ్చింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం స్పష్టంగా లేకపోవడంతోపాటు ఇతర్రతా విమర్శలు ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు మాత్రం స్పష్టంగా మోసాలకు తావివ్వకుండా ఉన్నాయి. కేంద్ర చట్టంలో కనీస మార్పులు మాత్రమే చేసి వీలైనంత వరకు యథాతథంగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం సఫలమైంది. కొత్త నిబంధనల వల్ల స్థిరాస్తి వ్యాపారంలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొంటుంది. స్థిరాస్తి రంగమంటేనే అనేక చిక్కులతో కూడుకున్నదనీ, మోసాలు ఉంటాయని కొనుగోలు దారులు భయపడుతూ ఉంటారు. ఇంతకాలం ఇంటి స్థలం లేదా ఇల్లు కొనుగోలుదారులు మోసపోతే వెంటనే వారిని ఆదుకునే దిక్కులేదు. జీవితకాలమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతో ఎక్కడైనా ఇంటి స్థలం కొని, ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా గడుపాలని వృద్ధులు కోరుకుంటారు. తీరా స్థలం కొన్న తరువాత మరొకరు వచ్చి తమదని అనవచ్చు. లేదా అధికారులు వచ్చి అది పార్క్ స్థలమని లేదా మరొకటని అభ్యంతరం చెప్పవచ్చు. ఇట్లా వ్యాపారుల చేతిలో మోసపోయిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. కష్టార్జితం కోల్పోయిన బాధ జీవితాంతం మనసును తొలుస్తూ ఉంటే, వృద్ధాప్యంలో నీడలేని బతుకవుతుంది. ఇటువంటి మోసాలు జరుగకుండా తాజా నిబంధనలను రూపొందించారు.

ఇంతకాలం స్థిరాస్తి వ్యాపారులు మోసం చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. అయితే కొనుగోలుదారులు న్యాయం పొందడం దీర్ఘకాల ప్రయాస. ఇప్పుడు మోసాలను ముందుగానే అరికట్టే విధంగా కొత్త నిబంధనలున్నాయి. ఇప్పుడు స్థిరాస్తి వ్యాపారి ముందుగా తమ ప్రాజెక్టును నమోదు చేయించుకొని అన్ని అనుమతులు పొందేవరకు ఒక్క అమ్మకం కూడా జరుపడానికి వీలులేదు. కనీ సం ప్రకటనలు చేయడానికి కూడా వీలులేదు. స్థిరాస్తి వ్యాపార సంస్థ తమ వివరాలన్నిటినీ రెరా వెబ్‌సైట్‌లో పొందుపరుచవలసి ఉంటుంది. ప్లాటు, ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుక్కోవాలనుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ చూసి వివరాలన్నీ తెలుసుకోవచ్చు. నిర్మాణ ప్రాజెక్టు చేపడుతున్న స్థిరాస్తి సంస్థ జాతకం అంతా వెబ్‌సైట్‌లో ఉంటుంది. నిర్మాణ ప్రాజెక్టు ప్రణాళిక, అనుమతులు, భూమి రికార్డు లు, ప్రాజెక్టు ప్రమోటరు ఫోటోలతో సహా వివరాలన్నీ అందులో ఉంటాయి. నిర్మాణ సంస్థ మూడేండ్ల బ్యాలెన్స్‌షీట్లు, వార్షిక నివేదికలు కూడా ఉంటా యి. దీనివల్ల ఆయా సంస్థలను నమ్మవచ్చా లేదా అనేది కొనుక్కునేవ్యక్తి నిర్ధారించుకుంటాడు. అనుమతి లేకుండా ప్రకటనలు ఇచ్చినా, అమ్మినా నిర్మాణ ప్రాజెక్టులో పది శాతం అపరా ధ రుసుము చెల్లించవలసి ఉంటుంది. అదే నేరం మళ్ళా చేస్తే మూడేండ్లు ఖైదు అనుభవించవలసి వస్తుంది. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు (లేదా కన్సల్టెన్సీ సంస్థలు) కూడా రిజిస్టరు చేయించుకోవలసి ఉంటుంది. మోసాలకు పాల్పడితే రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. దీనివల్ల దళారులు తాము అమ్ముతున్న ప్లాట్లు, ఇండ్లు అనుమతులు గలవేనా అనేది నిర్ధారించుకుంటారు. దళారుల మాటలు నమ్మి కొనుక్కునే వారు మోసపోవడం ఉండదు. అక్రమవ్యాపారులు అనుమతులు లేని ప్రాజెక్టులు అంటగడుతూ లాభాలు దండుకుంటూ ఉంటే, నిజాయితీగా వ్యాపారం చేసేవారికి నష్టం వాటిల్లేది. ఇప్పుడు వృత్తిపరమైన విలువలతో ఉత్తమ పద్ధతిలో వ్యాపారం చేసుకునే వారికి అదనంగా వచ్చే ఇబ్బంది ఏమీ లేదు. అక్రమ వ్యాపారులు రంగం నుంచి నిష్క్రమించడం వల్ల వీరి వ్యాపారం పెరుగుతుందే తప్ప తగ్గదు. ఇంతకాలం స్థిరాస్తి రంగంలో మోసాలు ఉంటాయని దూరంగా ఉన్న కొనుగోలుదార్లు ఇప్పుడు ధైర్యంగా ముందుకు వస్తారు. నిర్మాణ ప్రాజెక్టులను తనిఖీ చేసుకొని ధైర్యంగా కొనుక్కోవచ్చు. ఇతర రంగాలలో మదుపు చేసిన వారు, ఇప్పుడు ఈ వైపు దృష్టి సారిస్తారు. దీనివల్ల క్రమంగా రియల్ ఎస్టేట్ రంగం మరింత బలపడుతుంది. స్థిరాస్తి వ్యాపార రంగం పద్ధతి ప్రకారం జరుగడం అన్ని పక్షాలకూ శ్రేయోదాయకం.

## ఐటీ ఉద్యోగులకు డెల్ సీఐఓ వార్నింగ్

లేఆఫ్స్ బెడదతో సతమతమవుతున్న ఐటీ ఉద్యోగులను డెల్ సీఐఓ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెట్ బన్క్ అయ్యర్ హెచ్చరించారు. ప్రస్తుతం నడుస్తున్న టెక్నాలజీలను ఎప్పడికప్పుడూ తెలుసుకుంటూ ఉండాలని, మీకు మీరుగా రీస్కిల్ అవుతూ ఉండాలని చెప్పారు. లేనిపక్షంలో ఐటీ ఉద్యోగాన్ని వీడి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలంటూ హెచ్చరించారు. తమ ఐటీ ఉద్యోగులందరూ లేఆఫ్స్ బెడద ప్రమాదం బారిని పడకుండా.. రెవెన్యూలను ఆర్జించడానికి ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దబడారని భరోసా వ్యక్తంచేశారు. రాబోతున్న స్కిల్స్‌ను నేర్చుకోవాల్సిన బాధ్యత ఉద్యోగుల్లోనే ఉందని, అది ఆర్గనైజేషన్‌కు సంబంధించింది కాదంటూ అయ్యర్ పేర్కొన్నారు. ఏ ఆర్గనైజేషన్ కూడా రీస్కిలింగ్ అందించదని, ఎందుకంటే ఉద్యోగులకు ఏం శిక్షణ ఇవ్వాలో వారికే తెలియదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఐటీ ఉద్యోగులు తమ భవిష్యత్తును అంచనావేసుకుని, దానికి అనుగుణంగా ఎప్పడికప్పుడూ తమ స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. కొత్త టెక్నాలజీలను టెకీలు వాడుతూ, వాటిని తెలుసుకుని ఉండాలని తెలిపారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీలు ఐటీ కంపెనీల స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఆటోమేషన్ పెరిగిపోవడం, క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారానే కంపెనీలు రెవెన్యూలను ఆర్జిస్తున్నాయి. సంప్రదాయ ఐటీ కంపెనీల్లో ఉన్న సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, మైంటెనెన్స్‌లలో తక్కువ వ్యాపారం కొనసాగుతోంది. దీంతో కొత్త టెక్నాలజీలకు కచ్చితంగా రీస్కిలింగ్ అవసరం పడుతుందని, ఒకవేళ రీస్కిల్ చేసుకోలేని ఉద్యోగులు కచ్చితంగా ఉద్వాసనకు గురవుతారని డెల్ సీఐఓ అయ్యర్ హెచ్చరించారు.

## సుప్రీం ముంగిట తొలి లవ్ జిహాది కేసు

న్యూఢిల్లీ : దేశంలో తొలి లవ్ జిహాది కేసు సర్వోన్నత న్యాయస్థానం చెంతకు చేరింది. కేరళకు చెందిన ఓ హిందూ మహిళ ఇస్లాంను స్వీకరించి ముస్లింను వివాహం చేసుకోవడం వివాదాస్పదమైంది. దీన్ని లవ్ జిహాదిగా పరిగణించి వీరి వివాహాన్ని కేరళ హైకోర్టు రద్దు చేసింది. కేరళ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహిళ భర్త సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 24 ఏళ్ల తన భార్యకు ఏ మతాన్ని స్వీకరించాలి, ఎవరిని వివాహం చేసుకోవాలని నిర్ణయం తీసుకునే హక్కు ఉందని భర్త కోర్టుకు వివరించారు.

లవ్ జిహాది కుట్రలో భాగంగా ఇది జరిగిందని పేర్కొంటూ వివాహాన్ని రద్దు చేస్తూ కేరళ హైకోర్టు ఉత్తర్వులను పిటిషనర్ తరపు న్యాయవాదులు కపిల్ సిబల్, ఇందిరా జైసింగ్ తప్పుపట్టారు. వీరి వివాహాన్ని రద్దు చేయడంతో పాటు సదరు మహిళను తన భర్తతో కలిసేందుకు అనుమతించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

బాధిత మహిళ భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె మనోభావాలు తెలుసుకునేందుకు కోర్టుకు పిలిపించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ డీవై చంద్రచూడ్ లకు విజ్ఞప్తి చేశారు. బాధిత మహిళ ఇంటిని పోలీసులు చుట్టుముట్టి ఆమెను ఎవరూ కలిసేందుకు అనుమతించడం లేదని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు.24 గంటల్లోగా ఆమెను కోర్టుఎదుట హాజరు పరిచేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## చైనా కంపెనీకి అమెరికా షాక్

వాషింగ్టన్: చైనా కంపెనీకి అమెరికా సైన్యం షాకిచ్చింది. సైబర్ ముప్పు పొంచి ఉందనే కారణంగా చైనాకు చెందిన డీజేఐ సంస్థ డ్రోన్లను వాడకూడదని అమెరికా సైన్యం నిర్ణయించింది. చైనా సంస్థ ఎస్‌జడ్ డీజేఐ టెక్నాలజీ కంపెనీకి చెందిన ఈ డ్రోన్ల వాడకాన్ని నిలిపివేయాలంటూ ఆ దేశ సైన్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఆగస్టు 2న రాసిన లేఖలో ఆ డ్రోన్ల వినియోగాన్ని నిలిపివేయండి. డీజేఐ అప్లికేషన్లను అన్‌ఇన్‌స్టాల్ చేసుకోండి. బ్యాటరీ, స్టోరేజ్ మీడియా తదితర విభాగాలను తొలగించండి. తమ ఆదేశానుసారం సురక్షితమైన పరికరాలను అమర్చుకోండి పేర్కొంది. ఇప్పటికే అమెరికా అధికమొత్తంలో ఈ కంపెనీకి చెందిన పరికరాలను వాడుతున్నట్టు సదరు లేఖ పేర్కొంటోంది.

అమెరికా సైన్యం తీసుకున్న ఈ నిర్ణయంపై డీజేఐ సంస్థ స్పందించింది. డీజేఐ డ్రోన్లపై నిబంధనలు విధించే ముందు తమను కనీసం సంప్రదించకపోవడం బాధించిందని పేర్కొంది. అంతేకాకుండా అకస్మాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందంది.

సైబర్ ముప్పు పొంచి ఉందనే ఆరోపణలపై అమెరికా ఆర్మీని వివరణ కోరనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డీజేఐకు సంబంధించిన ఈ డ్రోన్ యంత్ర పరికరాలతో సైబర్ ముప్పు పొంచి ఉందని ఆర్మీ రీసెర్చి లేబోరేటరీ, నేవీ ఇచ్చిన సమాచారం మేరకు అమెరికా సైన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## గిన్నీస్ రికార్డు కోసం కారులా..



వరంగల్: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకొనేందుకు వరంగల్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ వినూత్న కార్యక్రమం చేపట్టింది. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 3300 మంది విద్యార్థులు ఒకేచోట చేరి కారు ఆకారాన్ని ప్రదర్శించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా వరంగల్‌లో నిర్వహించిన లార్జెస్ట్ కార్ హ్యూమన్ ఇమేజ్ కార్యక్రమం ఇదేనని నిర్వాహకులు తెలిపారు.

హన్మకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ పాఠశాల మైదానంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కారు ఆకారంలో ప్రదర్శన ఇచ్చి సరికొత్త రికార్డు సృష్టించారు.

గిన్నిస్ బుక్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ ప్రదర్శన సరికొత్త రికార్డు సృష్టించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.

గతంలో చెన్నైకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ 1660 మంది విద్యార్థులతో ఇలాంటి ప్రదర్శనే నిర్వహించగా.. సఫల్ భారత్ స్వచ్ఛంద సంస్థ 3300 మంది విద్యార్థులతో కారు ఇమేజ్ రూపంలో ప్రదర్శన ఇచ్చి సరికొత్త రికార్డును నెలకొల్పినట్టు తెలిపారు.

## సమకవియం

### 'చింతల అగ్రహారం'

వెళ్లు - వెళ్లు - వెళ్లు
చూడు - చూడు - చూడు
చింతల అగ్రహారం చింతలు చూడు
నాకేమీ అన్నోడు... ఎవడున్నాడా!
ఈ లోకంలో... చికూ... చింతేగదా!
అలాంటి శోక సృష్ఠిని సృష్టించే దేవుడేవరో!
వారికి శతకోటి దండాలు నేను
పిల్లలు లేక లేక నిరవంశపు శోకం ఒకరైతే;
పిల్లలు ఎక్కువై పెంచలేని దారిద్రవస్థ శోకం
ఇంకొక్కరు
విద్య వున్నా!... నిరుద్యోగ శోకం ఒకరైతే;
ఉద్యోగమున్నా! జీతాలు చాలవన్న శోకం
ఇంకొక్కరు... ॥వెళ్లు॥వెళ్లు॥
గూడు లేక శోకం ఒకరైతే;
గూడు ఉన్నా!... మెసలడానికి నా వాళ్లంటూ లేరన్న శోకం
ఇంకొక్కరు
కొడుకులు లేరన్న శోకం ఒకరైతే
కొడుకులున్నా!.. రోడ్డుపాలైనాం అన్నోళ్ల శోకం
ఇంకొక్కరు
ఆడ పిల్లలకు పెళ్లిలు చెయ్యి లేక శోం ఒకరైతే;
పెళ్లిలు చేసినా!... తిరిగి కన్నవారికి బారం అయ్యారన్న శోకం
ఇంకొక్కరు... ॥వెళ్లు..వెళ్లు॥
భార్య ఉన్నా! .. సంసారానికి పనికి రాదని
అనర్థాలకు - అపోహలకు దారి తీసే శోకం ఒకరైతే;
భర్త ఉన్నా!.. సంసారానికి పనికి రాడని
అనర్థాలకు - అపోహలకు దారితీసే శోకం
ఇంకొక్కరు
కరువు కాటకాలకు బ్రతుకే భారమైన శోకం ఒకరైతే;
జబ్బులు - రోగాలు- ఎక్సిడేట్స్- క్షతగాత్రులైన శోకం
ఇంకొక్కరు... ॥వెళ్లు-వెళ్లు॥

...కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : చతుర్ధశి రా.9.50; ఉత్తరాషాడ రా.2.15; ఉ.వ.8.50ల 10.35

ఆదివారం 06-08-2017

**మేషం** : సాంఘిక, బంధుమిత్రాదులయందు అన్యోన్యత తగ్గును. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. **వృషభం** : మిత్ర సహాయములతో మీ పనుల్లో పురోభివృద్ధి పొందుతారు. **మిథునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. **కర్కాటకం** : నూతన వ్యాపారులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయదారులు పంటల్లో లాభాలు గడిస్తారు. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మీ ఉన్నతిని చాటుకునే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. బంధు మిత్రు లతో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : తల, కాళ్లు, చేతులు, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవు తాయి. వివాహ విషయంలో ఆలస్యం అవుతుంది. వాహనయోగం పొందుతారు. పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. ఆస్తి వ్యవహారాలలో సోదరీ సోదరుల నుంచి చికాకులు తప్పవు. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. **కన్య** : చిన్నారుల విషయంలో పెద్దలుగా మీ బాధ్యతలను నిర్వర్తి స్తారు. పూర్వ మిత్రుల కలయిక మీకు ఎంతో సంతృప్తినిస్తుంది. స్పెక్యులేషన్ కలసిరాగలదు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో రాణిస్తారు. **తుల** : బ్యాంకులు ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవు తాయి. విద్యాసంస్థలలో వసతి లభిస్తుంది. ప్రియతము లను కలుసుకుంటారు. **వృశ్చికం** : గృహోపకరణాలు, వాహనం, విలువైన వస్తువులు అమర్చుకుంటారు **ధనుస్సు** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి.మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచండి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి కాగలవు. **మకరం** : సమయానికి కావలసిన వస్తువు కనిపించకపోవచ్చు. మీ ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవటం మంచిది. చెల్లింపులు,మెలకువ వహించండి. నిర్మాణ పనులు, మరమ్మతులలో ఏకాగ్రత వహించండి. అనుకున్న పనులు ఒక పట్టాన పూర్తి కావు. **కుంభం** :చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెలకువ అవసరం. **మీనం** :ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభా వం అధికంగా ఉంటుంది.

## తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి

### సంకీర్తన



ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహావిష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటున్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మ స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్టించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్టితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉప నిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికోలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నా నని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్టించినట్లు చెబుతారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇకపై ఒకే ఖాతాగా బ్యాంకు లావాదేవీలు

## జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు



నెల్లూరు : విద్య, సంక్షేమం పరంగా సాంఘిక సంక్షేమశాఖ, ఐటీడీఏ, మైనార్టీ, సర్వశిక్షాభియాన్ శాఖలు నిర్వహిస్తున్న బ్యాంకు లావాదేవీల ఖాతాలను ఒకే ఖాతా(అకౌంట్)గా మార్చాలని జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు ఆదేశించారు. ఆ శాఖాధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వసతిగృహాల అదనపు తరగతులు, ఇతర విషయాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక శాఖకు వివిధ బ్యాంకుల్లో ఉన్న బ్యాంకు ఖాతాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిపై అన్ని బ్యాంకుల శాఖాధికారులకు లేఖలు రాయాలన్నారు. బ్యాంకుల వద్ద నుంచి నివేదికలు వచ్చాక జిల్లాస్థాయిలో ఆ శాఖకు ఒకే ఖాతా ఉండేలా చూడాలన్నారు. ఫలితంగా జిల్లాలో ఆ శాఖ నిధులు స్పష్టంగా తెలుస్తాయని, ఆ మొత్తానికి బ్యాంకు వడ్డీ వస్తుందని, మరిన్ని అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. సర్వశిక్షాభియాన్ కింద జిల్లాలో అవసరమైన అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలన్నారు.

అనంతరం ఎస్ఎస్ఏ పీవో రమణ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి జిల్లాలో ఒక్కో డివిజన్‌లో ఒక పాఠశాలలను ఆనంద లహరి అభ్యాసన్ కార్యక్రమం 1, 2వ తరగతి పిల్లలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దానికి సంబంధించిన మెటీరియల్ ఇప్పటికే జిల్లాకు చేరిందన్నారు. కార్యక్రమంలో ఆనందలహరి అభ్యాసన్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.నరసింహులు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదన్‌రావు, ఐటీడీఏ పీడీ కమలకుమారి, సంబంధిత శాఖాధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకే పెద్దపీట

మహానంది : తెదేపాలో కార్యకర్తలకే పెద్దపీట అని విజయవాడ నగర ఎమ్మెల్యే బోండా ఉమా అన్నారు. మార్టూరు ఎమ్మెల్యే సాంబశివరావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌లతో కలసి ఆయన దైవదర్శనానికి వచ్చారు. వారికి ఆలయ పాలకమండలి ఛైర్మన్ పాణ్యం ప్రసాదరావు స్వాగతం పలికారు. కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. తర్వాత పాత్రికేయులతోనూ మాట్లాడారు. శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీని వీడిపోవడంతో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం మరింత సులభమైందన్నారు.

పార్టీలో పదవులు అనుభవించి కూడా నిందించడం సబబుకాదని సూచించారు. తెదేపా విలువలు గలిగిన పార్టీ అన్నారు. ఇందులో అందరికీ సమాన హోదా, సమాన అవకాశాలు ఉంటాయన్నారు. దర్శనా నంతరం వేదపండితులు రవిశంకరఅవధాని, పురోహితులు లంకా పూర్ణానందస్వామి వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# జగన్ నేరపూరిత మనస్తత్వం బట్టబయలు



కర్నూలు : సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రినే నడిరోడ్డుపై కాల్చి చంపాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వైకాపా అధినేత జగన్ తన నేరపూరిత మనస్తత్వాన్ని బట్టబయలు చేసుకున్నారని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల వేదికగా జగన్ వాడిన భాష చట్టాలను ధిక్కరించేలా ఉందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉందన్నారు. తన ఫ్యాక్షన్ మనస్తత్వంతో ప్రశాంతకు నిలయమైన నంద్యాలలో కల్లోలం సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. 2014లో సెక్యులరిస్టు అని చెప్పి ముస్లిం ఓట్లు సాధించుకున్న జగన్.. కేసుల కోసం భాజపాతో విబేధాలు లేవనిచెప్పి మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. జగన్ చెప్పేవి నవరత్నాలు కావని, నకిలీ రాళ్లని ఎద్దేవా చేశారు. శిల్పా మోహన్‌రెడ్డి గృహనిర్మాణశాఖ మంత్రిగా రూ.4 వేలకోట్ల కుంభకోణం చేశారని విమర్శించారు. శిల్పా చక్రపాణిరెడ్డి తన రాజీనామా లేఖను శాసన మండలి ఛైర్మన్‌కు పంపకుండా జగన్‌కు ఇవ్వటం ఏమిటని, ఇదంతా నాటకమని కేఈ కృష్ణమూర్తి అన్నారు. మాకు మెజార్టీ వస్తేనే మగవాళ్లం లేకపోతే ఆడవాళ్లమని శిల్పా చక్రపాణిరెడ్డి స్త్రీజాతిని అవమానపరిచారని, మహిళలు అంతరిక్షంలోకి వెళ్తున్న ప్రస్తుత తరుణంలో వారిని చులకన చేయటం తగదని తక్షణమే స్త్రీజాతికి జగన్, శిల్పా సోదరులు క్షమాపణ చెప్పాలని కేఈ డిమాండు చేశారు. తెదేపా నాయకులు నాగేశ్వర యాదవ్, పర్వేజ్, హనుమంతరాయ చౌదరి పాల్గొన్నారు.

# విద్యార్థులే రీసోర్సు పర్సన్లుగా బోధన

కర్నూలు : కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలల విద్యలో నూతన ఒరవడిని ప్రారంభించారు. కన్సార్టియం ఆఫ్ కాలేజెస్‌లో భాగంగా విద్యార్థి రీసోర్సుపర్సన్‌గా వ్యవహరించే స్టూడెంట్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయం ప్రతిపత్తిగల కళాశాలల విద్యార్థులు ఇదే విభాగంలోని మరో కళాశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులకు బోధిస్తూ వారితో మమేకం అవుతారు. తొలిసారిగా జిల్లాలో సిల్వర్‌జూబ్లీ కళాశాల విద్యార్థులు ఈ విధానాన్ని ప్రారంభించారు. బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థులు, అధ్యాపకులు కె.వెంకటేశ్వరరావు మార్గదర్శనంలో ఉస్మానియా కళాశాలను సందర్శించి ద్రవ్యోల్బణం-పరిణామాలు, మేకిన్ ఇండియా అనే పాఠ్యాంశాలు బోధించారు. కార్యక్రమంలో ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ న్యామతుల్లా, డా.నజీరుద్దీన్, హతవుల్లా పాల్గొన్నారు.

# జాతీయ ఉపకార వేతనానికి ఇంజినీరింగ్ విద్యార్థిని ఎంపిక

కోట : తమిళనాడు తంజాపూరులోని ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బేబి విజయ కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది. విద్యానగర్‌కు చెందిన సుమతి కుమార్తె బేబి. విజయ కోటలోని ప్రగతి విద్యా సంస్థలో ఎంపీసీ విభాగంలో ఇంటర్మీడియట్ చదివింది. 987 మార్కులు సాధించి ప్రతిభను చూపింది. ఈ విద్యార్థినిని ఏటా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక చేశారు. ఐదేళ్లపాటు ఏటా రూ. 80 వేలు వంతున ఉపకార వేతనాన్ని ఇస్తారని కళాశాల ఛైర్మన్ కిషోర్ చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థిని బేబీ విజయను ఆయన అభినందించారు.

# కోడింగ్ పోటీల్లో ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

విద్యానగర్ : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు జులై 13వ తేదీన టీసీఎస్ కంపెనీ ఆధ్వర్యాన నిర్వహించిన ఆన్‌లైన్ కోడ్‌విటా అనే కోడింగ్ పోటీల్లో ప్రతిభ చూపారని ఆ కళాశాల డైరెక్టరు విజయకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమేరకు ప్రతిభ సాధించిన రేవంత్, లోకేష్‌లను అభినందించారు. ఈనెల 13వ తేదీన టీసీఎస్ కంపెనీ నిర్వహించిన కోడ్‌విటా ఆన్‌లైన్ పోటీలో 16 మంది ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో రేవంత్ 133 ర్యాంకు, లోకేష్ 491 ర్యాంకును సాధించారని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషాందర్ తెలిపారు. వీరికి టీసీఎస్ కంపెనీ నిర్వహించే క్యాంపస్ ఎంపికల్లో నేరుగా ఇంటర్వ్యూ హాజరయ్యే అవకాశం కల్పించారన్నారు. ఆన్‌లైన్, ఇతర పరీక్షలు రాయవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగాధిపతి మారుతిపెరుమాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికలు జరగాలి

## రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్



కర్నూలు : నంద్యాల ఉప ఎన్నిక ప్రక్రియను నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, నంద్యాల ఆర్వోలను ఆదేశించారు. హైదరాబాదు నుంచి వీడియో ద్వారా ఉప ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. శనివారం మధ్యాహ్నం 3గంటలలోగా నామినేషన్ ప్రక్రియ ముగియడంతోపాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటింటి విచారణ పూర్తిచేసి ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చే అంశాన్ని పూర్తిచేయాలన్నారు. పోలీంగ్ కేంద్రాల మార్పు, అదనపు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు శనివారం సాయంత్రంలోగా పంపాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణను ఆదేశించారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఏర్పాటు చేసిన ఆయా బృందాల అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. 238 పోలింగ్ కేంద్రాల్లో భారీ పోలీసు బందోబస్తుతో పాటు గుర్తించిన 125 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 71 సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించాలని ఎస్పీ గోపినాథ్‌జెట్టికి ఆదేశాలిచ్చారు. లైసెన్సులు మంజూరు చేసిన ఆయు ధాలను రెండురోజుల్లో స్వాధీనం చేసుకోవాలన్నారు. ఉప ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ ఆయనకు నివేదించారు.

# రాజీవ్ సద్భావన యాత్రను విజయవంతం చేయాలి

నెల్లూరు : రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర ఈనెల 9న జిల్లాకు చేరుకుంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పనబాక కృష్ణయ్య వెల్లడించారు. తమళనాడు రాష్ట్రం పెరంబదూరు నుంచి బయలు దేరి సూళ్ళూరుపేట వద్దకు ఈయాత్ర చేరుకుంటుందని చెప్పారు. అక్కడ తమ ఆధ్వర్యంలో యాత్రకు ఘన స్వాగతం పలుకుతామని తెలిపారు. అక్కడ నుంచి నాయుడుపేట, గూడురు, నెల్లూరు, కావలి మీదుగా జిల్లా దాటుతుందని వివరించారు. ఈ యాత్రను పార్టీనాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గుర్తించిన రేవుల్లోనే ఇసుక తవ్వకాలు

## ఒంగోలు ఆర్డీవో శ్రీనివాసరావు



ఒంగోలు : ప్రభుత్వం గుర్తించిన రీచ్‌లోనే ఇసుక తవ్వకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు అధికారులకు సూచించారు.

స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో తహసీల్దార్లు, పోలీసు, గనుల శాఖ అధికారులతో ఇసుక ధరల మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనధికార ఇసుక తవ్వకాలపై పోలీసులు నిఘా ఉంచాలన్నారు. అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై రూ.2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. రీచ్‌లో మనుషులు మాత్రమే లోడింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ట్రాక్టర్ లోడింగ్‌కు రూ.300, 5 కి.మీ లోపు రవాణా నిమిత్తం రూ.400; 5 నుంచి 10 కి.మీ వరకు రూ.600; 10 కి.మీపైన ప్రతి కి.మీకు రూ.35 చొప్పున వసూలు చేయాలన్నారు. అక్రమ రవాణాకు సంబంధించి గనుల శాఖ కార్యాలయంలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సు ప్రయాణికులకు అవగాహన

ఒంగోలు : దూర ప్రాంతాలకు ప్రైవేటు కాంట్రాక్టు క్యారియర్ బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులకు రవాణాశాఖ అధికారులు భద్రతపై అవగాహన కల్పించారు. వాహన చోదకుడు ఎవరు, అతను ఎన్ని గంటల పాటు బస్సును నడపాలి, రెండో డ్రైవర్ ఎన్ని గంటల తర్వాత విధులు చేపట్టాలి తదితర అంశాలను వివరించారు. ప్రయాణ సమయాల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే అత్యవసర ద్వారాలను వినియోగించటం, కిటికీ అద్దాలను బద్దలుగొట్టి బయటపడటానికి వారికి ఉన్న అవకాశాల గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రత కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని వారికి వివరించారు.

# కష్టపడే తత్వంతోనే ఉన్నత శిఖరాలు

## విద్యార్థులకు ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాల అందజేత



నెల్లూరు : విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకొని ముందుకెళ్లాలని జిల్లా సంయుక్త పాలనాధికారి ఏఎండీ ఇంతియాజ్ అహ్మద్ సూచించారు. పదో తరగతిలో ప్రతిభ కనబరచిన ప్రతిభావంతులకు రాచర్లపాడులోని గమేషా కంపెనీ ఉపకార వేతనాలు మంజూరు చేసింది. నగరంలోని కస్తూర్బా గార్డెన్‌లోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభావంతులకు ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్న అనేక మంది పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చినవారేనని, కష్టపడే తత్వమే వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిందన్నారు. లక్ష్యం, కృషి, సాధన, పట్టుదల అనే అంశాలు విద్యార్థులు అలవర్చుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. గమేషా కంపెనీ తమ అభ్యర్థన మేరకు పేద విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించడం, వారి ఉన్నత విద్యకు దోహదపడటం అభినందనీయమన్నారు. ఆ కంపెనీ జనరల్ మేనేజరు జి.రవి మాట్లాడుతూ ప్రతిభావంతుల ఉన్నత చదువులకు తమ సంస్థ చేయూతనిస్తుందన్నారు. అర్హులైన విద్యార్థులకు తమ సంస్థ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి నుంచే బెట్టింగుల్లో నేతల ప్రమేయం

సంగం : జిల్లాలో క్రికెట్ బెట్టింగు భూతం 1990వ దశకం నుంచే కొనసాగుతుంది. జిల్లాలో 1999 దశకంలో మంత్రిగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డికి, కోవూరు శాసనసభ్యునిగా ఉన్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మధ్య విభేదాలుండేవి. జిల్లా తెదేపాలో వర్గపోరు తీవ్రంగా ఉండేది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరూ కలసి కార్యక్రమాలు నిర్వహించాలని 1999లో జరిగే శాసనసభ ఎన్నికలకు ఓ కార్యక్రమం భారీగా జరగాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా సంగం నుంచి సమైక్యతా శంఖారావం అనే పేరుతో భారీ కార్యక్రమం జరిగింది. వూరేగింపు తరువాత సంగమేశ్వరాలయం ఎదురుగా బహిరంగ సభ జరిగింది.

సంగంలో తెదేపా బహిరంగ సభ జరుగుతున్న రోజే భారత, పాకిస్తాన్‌ల మధ్య క్రికెట పోటీ జరిగింది. సభా సమయంలోనే ఆట ఫలితం తేలింది. ఈ సమాచారం తెలియడంతో అప్పటి వరకు వేదిక మీదున్న ఒక ప్రముఖ నాయకుడు వెంటనే సభా సంప్రదాయాన్ని విస్మరించి, వేదిక మీద నుంచే క్రికెట్ ఫలితాల గురించి ఆరా తీయడం ప్రారంభించారు. ఆ రోజున సదరు నాయకుడికి క్రికెట్ ఫలితాల మీద కాసిన పందేల్లో భారీగా ఆదాయం లభించిందని తెలిసింది. అప్పట్లో ఇలా పందేలు కాయడాన్ని బెట్టింగులు అనేవారు కాదు. కేవలం పై పందేలు అనేవారు.

క్రికెట్ బెట్టింగులకు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన వారిలో సంగం మండలానికి చెందిన ఇద్దరు ప్రముఖులు ఉండటంతో సంగం వాసులు విస్తుపోతున్నారు. సంగం మాజీ జడ్పీటీసీ సభ్యులు తుంగా ఇందూధర్‌రెడ్డి, నెల్లూరు నగరంలో ఎల్.ఎస్.ఆర్‌గా పేరుపొందిన లేబూరు శ్రీధర్ రెడ్డి ఇద్దరు సమీప బంధువులు. వీరిలో ఒకరు తరుణవాయి గ్రామానికి చెందిన వారు కాగా మరొకరు చెర్లోవంగల్లు గ్రామానికి చెందిన వారు. వీరిద్దరు రైతు కుటుంబాలకు చెందిన వారే. అయినా వ్యాపార రంగాల్లో స్థిరపడ్డారు. ఇందూధర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పీటీసీ సభ్యునిగా గెలిచారు. శ్రీధర్‌రెడ్డి రాజకీయంగా అన్ని పార్టీలకు చెందిన వారితో సంబంధాలు కలిగినవారు కావడం విశేషం. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే సమాచారం కొద్ది రోజులుగా సంగం మండలంలో తెలిసినా ప్రజలు పెద్దగా నమ్మలేదు. తీరా ఇప్పుడు వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ఔరా అని నివ్వెరపోతున్నారు.

జిల్లా ఎస్పీ రామకృష్ణ జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బుకీలను, పంటర్లను అరెస్టు చేసినా సంగంలో మాత్రం ఎటువంటి తనిఖీలు జరపలేదు. అయితే ఇక్కడా బుకీలు ఉన్నారు. వీరి వల్ల నాశనం అయిన కుటుంబాలు ఉన్నాయి. బెట్టింగు మాయాజాలం బారినపడ్డ ఒక యువకుడు అప్పులపాలయి, తాను ఇష్టపడి కట్టించుకున్న ఇంటిని తెగనమ్మి అప్పులు చెల్లించాడు. ఇప్పుడు చిన్న వ్యాపారం చేస్తూ కాలం గడుపుతున్నారు. ఇది కేవలం మచ్చుకు ఒక ఘటన మాత్రమే. ఇటువంటి ఘటనలు బోలెడున్నాయి. జిల్లా ఎస్పీ సంగంపైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# గందరగోళంగా ఉపాధ్యాయ బదిలీలు

## కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించిన ప్రత్యేక అధికారి

నెల్లూరు : జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల ప్రహసనం కొనసాగుతోంది. ఈ బదిలీల ప్రక్రియను వేగవంతం చేసేందుకు విద్యాశాఖాధికారులు నగరంలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలకు అదనంగా మరో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఉపాధ్యాయుల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పాడ్డాయి. నాలుగో రోజు మూలాపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఇక్కడ స్కూల్ అసిస్టెంట్స్ ఇంగ్లిషు ఉపాధ్యాయులు 509 మందికి బదిలీలు చేపట్టారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న రెండు కేంద్రాల్లో స్కూల్ అసిస్టెంట్స్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు 598మందికి ఉదయం, మధ్యాహ్నం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ మూడు కేంద్రాల్లో పలువురు ఉపాధ్యాయులు అభ్యంతరాలు లేవదీశారు. స్పౌజ్ పాయింట్లు పొందిన ఉపాధ్యాయులు ఆయా మండలాల్లో ఉన్న పాఠశాలలను కోరుకోకుండా ఇతర మండలాలు కోరుకోవడంతో పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. నాలుగో రోజు ఎక్కవ మంది ఉపాధ్యాయులు రావడంతో ఏఏ కేంద్రంలో ఎవరికి కౌన్సెలింగ్ నిర్వహిస్తారో విద్యాశాఖాధికారులు స్పష్టంగా తెలియ పరచకపోవడంతో ఉపాధ్యాయుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

దీంతో పలువురు ఉపాధ్యాయులు చెట్లకింద గంటల తరబడి నిరీక్షించారు. మూలాపేట కేంద్రం వద్ద కనీసం షామియానా కూడా ఏర్పాటు చేయలేదు. నగరంలోని మూడు కేంద్రాల్లో చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు వీఎస్.భార్గవ పరిశీలించారు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేసేందుకు ఆయన విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం తదితర అధికారులతో చర్చించారు.

బదిలీలను త్వరితగతిన పూర్తిచేసేందుకు విద్యాశాఖాధికారులు షెడ్యూల్లో మార్పులు చేపట్టారు. శనివారం స్కూల్ అసిస్టెంట్స్ లెక్కలు, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ కార్యాలయంలో, ఇంగ్లిషు ఉపాధ్యాయులకు మూలాపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

### డయాబెటిస్‌ను తగ్గించే
# నల్ల మిరియాల డ్రింక్...



ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందికి వస్తున్న వ్యాధుల్లో డయాబెటిస్ ఇప్పుడు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టైప్-1 కన్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇందుకు కారణాలు కూడా అనేకం ఉంటున్నాయి. జన్యువుల ప్రభావం, జీవనం, ఆహార శైలిలో మార్పులు, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఇలా కారణమేమున్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడి ఇతర సమస్యలను కూడా కొని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో వారు నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పౌష్టికాహారాన్ని తగిన సమయానికి తీసుకోవడం అనివార్యంగా మారింది. అయితే వీటితోపాటు నల్ల మిరియాలతో చేసే ఓ డ్రింక్‌ను రోజూ తాగడం వల్ల కూడా డయాబెటిస్‌ను నియంత్రించుకోవచ్చు.

అంతేకాదు బరువు తగ్గేందుకు, శరీర నొప్పులు తగ్గించుకునేందుకు, శక్తి కోసం, మలబద్ధకాన్ని నివారించేందుకు, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా, ఆకలిని కంట్రోల్ చేయడానికి, ఎముకల బలం కోసం కూడా ఈ డ్రింక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పుడు నల్ల మిరియాల డ్రింక్‌ను ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

**కావల్సిన పదార్థాలు...**

నీరు - 2 కప్పులు

నల్ల మిరియాల పొడి - 2 టీస్పూన్లు

ఉప్పు - తగినంత

గులాబీ పువ్వు రెక్కలు - కొద్దిగా

**తయారీ విధానం...**

ఒక చిన్న బౌల్‌లో 2 కప్పుల నీటిని తీసుకుని అందులో 2 టీస్పూన్ల నల్ల మిరియాల పొడిని వేసి బాగా కలపాలి. అనంతరం ఆ ద్రవాన్ని మరిగించాలి. కొద్దిగా మరిగాక అందులో కొంత ఉప్పు, కొన్ని గులాబీ పువ్వు రేకులను వేయాలి. అనంతరం మళ్లీ ఆ ద్రవాన్ని మరిగించాలి. ద్రవం మరిగాక దాన్ని దించి గోరు వెచ్చని స్థితి వచ్చే వరకు చల్లార్చాలి. తరువాత వడకట్టి తాగేయాలి. అయితే ఈ డ్రింక్‌ను నిత్యం రెండు సార్లు తీసుకుంటే ఇంకా మంచి ఫలితం కనిపిస్తుంది.




# గుండె కవాటాల్లో సమస్యలకు

గుండె నిర్మాణంలో అనేక సున్నిత నాళాలుంటాయి. వీటిలో రక్తాన్ని సక్రమ దశలో సరఫరా చేయడా నికి వాల్వ్‌ల పాత్ర ముఖ్యమైంది. ఈ కవాటాలలో ఏర్ప డిన కొన్ని అవాంతరాల వల్ల గుండె పనితీరు దెబ్బ తింటుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన చికిత్సా విధానాల ద్వారా, ఈ సమస్యలను తగ్గించవచ్చని చెబు తున్నారు వైద్యులు. గుండెలో నాలుగు కవాటాలుంటాయి. అవి ట్రైకస్పిడ్, పల్మనరీ, మైట్రల్, ఆయోర్టిక్. ఆ నాలుగు వాల్వ్‌ల్లోనూ ప్రధానంగా రెండు రకాల సమస్యలు రావచ్చు. వాల్వ్ సన్నబడటం, లీక్ కావడం.



కారణాలు: కవాటాల్లో సమస్యలు రావడానికి పలు కారణాలున్నాయి. వీటిలో వాల్వ్‌లో కొన్ని ఇన్ఫెక్షన్స్, రుమాటిక్ హార్ట్ డిసీజెస్‌ను ప్రధానంగా చెప్పుకోవచ్చు. మరికొందరిలో ఇవి పుట్టుకతోనే రావచ్చు.

లక్షణాలు: గుండెలో సమస్యల వల్ల ఆయాసం, పొడి దగ్గు, పడుకుంటే ఆయాసం వల్ల నిద్రనుంచి లేవాల్సి రావడం, గుండె దడ, బలహీనంగా అయిపోవడం, ఒక్కో సారి గుండెనొప్పి కూడా రావచ్చు. ఈ సాధారణ లక్ష ణాలతో పాటు కొందరిలో సమస్య వచ్చిన వాల్వ్‌ను బట్టి నిర్దిష్టంగానూ కొన్ని లక్షణాలు కనిపించవచ్చు. ట్రైకస్పిడ్ వాల్వ్ లీక్ కావడం వల్ల కాళ్లలో వాపు కనిపిస్తుంది. మైట్రల్ వాల్వ్ సన్నవైతే రక్తపు వాంతులు కావచ్చు. అయోర్టిక్ వాల్వ్ కుంచించుకుపోతే స్పృహ తప్పవచ్చు.

**పరీక్షలు:** గుండె పరీక్షల్లో ట్రాన్స్ ఈసోఫీజియల్ కార్డి యోగ్రామ్ ఒక వరంగా చెప్పవచ్చు. ఇప్పుడు ట్రాన్స్ ఈసోఫీజియల్ ఎకో కార్డియోగ్రామ్ అనే పరీక్ష వల్ల గుం డెను మరింత స్పష్టంగా చూడటానికి అవకాశం ఉంది కాబట్టి నిర్దిష్టంగా సమస్య ఒక్కచోటే ఉంటే మొత్తం వాల్వ్‌ను మార్చవచ్చు. చికిత్స ఇలా..: వాల్వ్ సమస్యలను కొంతవరకు మందులతో చికిత్స చేయవచ్చు. మందులతో చికిత్స సాధ్యం కాకపోతే రోగి పరిస్థితిని బట్టి సర్జరీ అవసరం అవుతుంది. మైట్రల్ వాల్వ్ సన్నగా మారిన రోగుల్లో బెలూన్ వాల్విలో ప్లాస్టీ అనే చికిత్స ద్వారా సన్నబడ్డ వాల్వ్ ను తిరిగి తెరవవచ్చు. అయితే మిగతా వాల్వు సన్నగా మారినా, లీక్ అవుతున్న సందర్భాల్లో ఈ వాల్విలోప్లాసీ ప్రక్రియ సాధ్యంకాదు. అలాంటప్పుడు వాల్వ్ రీప్లేస్ మెంట్ అన్నదే పరిష్కారం. వాల్వ్‌ను రీ-ప్లేస్ చేసే క్రమం లో రెండు రకాల వాల్వ్‌లను ఉపయోగించవచ్చు. వాటిలో

1. మెటల్ వాల్వ్ 2. టిష్యూ వాల్వ్

- మెకానికల్ వాల్వ్ (మెటల్‌వాల్వ్)ను ఉపయోగించినప్పుడు ఒక ఇబ్బంది ఉంది. ఈ చికిత్స చేయించుకున్న రోగులు జీవితాంతం రక్తాన్ని పలుచబరిచే మందు ఎసి ట్రోమ్ వాడాల్సి ఉంటుంది. ఇక టిష్యూ వాల్వు అన్నవి ఇతర జంతువుల కండరాలతో చేసినవి. ఈ టిష్యూ వాల్వ్‌ను వాడిన వాళ్లలో రక్తాన్ని పలుచబర్చే మందు ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు.


**వాల్వ్‌కు ప్రత్యేక చికిత్స విధానాలు:** ప్రస్తుతం వాల్వ్ లకు వచ్చే సమస్యలకు సర్జరీ కంటే వాల్వ్‌ను రిపేర్ చేయ డానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. వాల్వ్‌ను రీప్లేస్ చేయడం కంటే ఉన్న వాల్వ్ మెరుగైనది కావడం వల్ల ఇప్పుడు వైద్య నిపుణులు రిపేర్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. పైగా ఉన్న వాల్వ్‌ను రిపేర్ చేసిన సందర్భాల్లో జీవితాంతం వాడాల్సిన ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. కాబట్టే ఇప్పుడు ఉన్న వాల్వ్‌ను ప్రత్యేకంగా మైట్ర ల్, ట్రైకస్పిడ్ వాల్వు అయితే రిపేర్ చేయడానికి ప్రాధా న్యం ఇస్తున్నారు.

# టీనేజ్ అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య

ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి థైరాక్సిన్, (టి 4), ట్రై అయిడో థైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం** : శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం,





ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్య లు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమి లిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లుమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి** : ఆహారపుఅలవాట్లకు తోడుమనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా

ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనా ర్హం. ప్రతిరోజూఇంటిల్లిపాది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చీరాగానే వంటపనులు చేస్తూ ఒక యంత్రంలా పనిచేసుకుంటూపోతున్న ఆడవారిలో మానసిక ఒత్తిడి తీవ్రత అధికంగా ఉండి ఆహారవేళల్లో కూడా నియమ నిబంధనలు పాటించకపోవడంతో థైరాయిడ్ ప్రభావం వారి లో ఎక్కువగా ఉంటోందని తేలింది. **అయోడిన్ లోపంతో** : అయోడిన్ తక్కువగా ఉండే ఆహారపదార్థాలను ఎక్కువగా తినడం వలన శరీరంలో హైపర్ థైరాయిడ్ఏర్పడుతుంది. ఇదిఎక్కువగాఅడవి, కొండ ప్రాంతా లలో నివసించేవారిలో అధికంగా కనిపిస్తుంది. వారు తీసుకు నే ఆహారంలో అయోడిన్ శాతం తక్కువగా ఉంటుంది. అలాగే వారు పండించే భూముల్లో కూడా అయోడిన్ శాతం ఎక్కువ వర్షాల వలన భూసారంతో కొట్టుకునిపోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది.

**థైరాయిడ్ లక్షణాలు** : థైరాయిడ్ లోపం ఉన్నవారిలో చేతులు వణకడం, ఎక్కువ వేడిని తట్టుకోలేకపోవడం, అధి కంగా చెమటలు పట్టడం, గొంతు వాపు, శ్వాసపీల్చుకోవడం కష్టంగా మారడం, అధికబరువు, ఆకలి మందగించడం, కొం దరు అధికబరువుఉంటారు. మరికొందరు అతిగానూ చిక్కిపో తారు. కొందరు పెద్దవారిలో బరువు తగ్గిపోవడం, విరేచనలా లు కలుగుతుంటాయి. ఆహారంరుచిగాఉండకపోవడం, పల్సు రేటుపెరగడం, మెట్లుఎక్కలేకపోవడం, మాటరాకుండా ఆయా సపడటం, వాంతివచ్చినట్లుండటం, కాళ్లనొప్పులు, కండరా లు బలహీనంగా ఉండటం, అరచేతులు ఎర్రగా మారడం కని పిస్తుంది.

### టీనేజర్లలో పెరుగుతున్న
# అబార్షన్లు



వియత్నాంలో ఏడాదికి దాదాపు ఆరు వేల మంది టీనేజి అమ్మాయిలు అబార్షన్లు చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని అక్కడి జనరల్ ఆఫీస్ ఫర్ పాపులేషన్ అండ్ ఫ్యామిలీ ప్లానింగ్ తెలిపింది. 2015 సంవత్సరంలో మొత్తం దేశంలో 2.80 లక్షల అబార్షన్లు జరగగా, వాటిలో 2 శాతం టీనేజి అమ్మాయిలేనని ఈ లెక్కల్లో తేలింది. అయితే, ఇవన్నీ కేవలం ప్రభుత్వాస్పత్రులలో జరిగినవి మాత్రమే. దాంతో వాస్తవ లెక్కలు దీనికంటే చాలా ఎక్కువ ఉంటాయని అంటున్నారు. తమ సంగతి ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో చాలామంది టీనేజర్లు ప్రభుత్వ ఆస్పత్రులను కాదని.. ప్రైవేటు ఆస్పత్రులకే వెళ్తారని చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా అబార్షన్లు కొంతవరకు తగ్గుముఖం పడుతున్న మాట వాస్తవమే అయినా.. టీనేజిలోనే గర్భం దాలుస్తున్న అమ్మాయిల సంఖ్య మాత్రం వియత్నాంలో పెరుగుతోందట. ప్రతి వంద మంది టీనేజి అమ్మాయిలలో ముగ్గురు గర్భం దాలుస్తున్నట్లు అంచనా.

# కిడ్నీలు ఫెయిలైతే?

మన శరీరంలో అతిముఖ్యమైన అవయవా లలో కిడ్నీలు (మూత్రపిండాలు) జీవనక్రియల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, ఇతర్రతా కారణాల వల్ల కిడ్నీ సంబంధ సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రతి యేటా 17శాతం కిడ్నీ సంబంధ సమస్యలు పెరుగుతున్నట్లు అంచనా.

**యురినరీ ఇన్‌ఫెక్షన్.......**

మూత్రం పోసే టప్పుడు మంటగా ఉండటం, మాటి మాటికి యూరిన్‌రావడం, బొడ్డు కిందభాగంలో నొప్పి, జ్వరం రావడం యురినరీ ఇన్‌ఫెక్షన్ ముఖ్యలక్షణాలు. దీన్ని మందులతో పూర్తిగా నయం చేయవచ్చు. ముఖ్యంగా పిల్లలలో దీనికి చికిత్స ఇస్తున్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం అవసరం. చికిత్స ఇవ్వడం ఆలస్యం చేసినా, సరె%న చికిత్స ఇవ్వకపోయినా కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.


**డయాలసిస్......**

శరీరంలో రెండు కిడ్నీలు పాడె%పోయి నప్పుడు శరీరంలో అనవసరమె%న, విజర్జించబడిన పదార్థాలు, నీటి పరిణామము ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని బయటకు పంపించే ప్రక్రియను డయాలసిస్ అంటారు.

మిషన్ ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడం **(హిమోడయాలసిస్)**.....

ఈ పద్ధతిలో హీమోడయాలసిస్ అనే మిషన్ సాయంతో కత్రిమ కిడ్నీ (డయలైజర్)లో రక్తాన్ని శుద్ధి చేస్తారు. మిషన్ సాయంతో రక్తాన్ని శుభ్రపర్చి తిరిగి శరీరంలోకి పంపుతుంటారు. రోగి ఆరోగ్యకరంగా ఉండటానికి వారానికి రెండు లేక

మూడు సార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. హీమోడయాలసిస్ చేసుకునే సమయంలో మంచంపై ఉండగానే రోగి ఆహారం తీసుకోవడం, టీవి చూడటం వంటి పనులు చేసుకోవచ్చు. ప్రతి సారి డయాలసిస్ చేసుకునేందుకు 4గంటల




సమయం పడుతుంది.

ప్రతీ సంవత్సరం మార్చి-10న వరల్డ్ కిడ్నీడేను జరుపుకుంటాం. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యసంస్థ పిల్లల్లో కిడ్నీ సంబంధ సమస్యలు - ప్రజల్లో అవగాహన'' అనే అంశాన్ని థీంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో చిన్నపిల్లలు కూడా ఉన్నారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చే కిడ్నీ సంబంధ సమస్యలు, ఇతర కిడ్నీ సంబంధ సమస్యలను మొదట్లోనే గుర్తిస్తే చికిత్సను అందించడంతో వారు ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు అవకాశముంటుంది. పిల్లల్లో కిడ్నీ సంబంధ అనారోగ్యాలు వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. సాధారణ ఇబ్బందుల నుంచి మొదులుకొని ప్రాణహాని వరకు దారితీయవచ్చు.

చిక్కుడు గింజ ఆకారంలో ఉండే రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఇవి కడుపులో వెనుక భాగంలో వెన్నెముకకు ఇరువె%పులా ఛాతికి కింది భాగంలో ఎముకల మధ్య సురక్షితంగా ఇమిడి ఉంటాయి. ప్రతీ వ్యక్తిలో కిడ్నీ సాధారణంగా 10సెంటీమీటర్ల పొడవు, 5సెంటీమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని బరువు 150 నుంచి 170 గ్రాముల వరకు ఉంటుంది. కిడ్నీలు శరీరంలోని రక్తన్ని శుద్ధిచేసి వ్యర్థాలను మూత్రవిసర్జన ద్వారా బయటకు పంపుతుంది. వీటితో పాటు శరీరంలో నీటిసమతుల్యత, బ్లడ్ ప్రెషర్, రక్తపు గడ్డలు, కాల్షియం నియంత్రణ చేస్తుంది. మనశరీరంలో ప్రతి రెండు నిమిషాలకు రెండు కిడ్నీలలో 1200 మి.లీ. రక్తం శుభ్రమవుతుంది. 24 గంటల్లో సుమారు 1700 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

**కిడ్నీ వ్యాధి లక్షణాలు.......**

'ఉదయం నిద్రలేచిన వెంటనే కళ్ళు వాచి ఉండటం

'ఆకలి తక్కువగా ఉండటం, వాంతులు, వికారంగా అనిపించడం

'రాత్రిళ్ళు ఎక్కువగా మూత్రవిసర్జనకు వెళ్ళాల్సి రావడం

'చిన్న వయస్సులోనే రక్తపోటు వ్యాధి ఉండటం

'కొంచెం నడిచే సరికి ఆయాసం, నీరసంగా అనిపించడం

'6 సంవత్సరాల తరువాత కూడా మంచంపై మూత్రవిసర్జన చేయటం

'మూత్రవిసర్జన సమయంలో మంట, చీము, రక్తం రావటం, మూత్రం బొట్లు బొట్లుగా రావటం.

'కడుపులో పుండ్లు అవటం, కాళ్ళు, నడుములో నొప్పులు కలగటం వంటి లక్షణాలు సాధారణాలుంటే కిడ్నీ సంబంధ వ్యాధిగా గుర్తించి పరీక్షలు చేయించుకోవాలి.

**ఎక్యూట్, క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్...........**

ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్‌:-...ఎక్యూట్ కిడ్నీఫెయిల్యూర్‌లో క్రమబద్ధంగా పనిచేస్తున్న కిడ్నీలు హఠాత్తుగా తక్కువ సమయంలో పనిచేయకుండా పోతాయి. దీనికిప్రధాన కారణాలుగా తీసుకుంటే వాంతులు అవడం, మలేరియా, రక్తపోటు వంటి కారణాల వల్ల రావచ్చు.

**క్రానిక్ కిడ్నీ ఫేయిల్యూర్.......**

క్రానిక్ కిడ్నీ ఫేయిల్యూర్‌లో రె ండు కిడ్నీలు మెల్ల మెల్లగా దీర్ఘకాలంలో క్షీణిస్తుంటాయి. శరీరంలో వాపు రావడం, ఆకలి తక్కువగా ఉండటం, వాంతులు, నీసరం, మనస్సు సరిగ్గా లేకపోవడం, తక్కువ వయస్సులోనే రక్తపోటు ఎక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

# అనుష్కతో పెళ్లి గురించి ప్రభాస్ క్లారిటీ..



బాహుబలి2తో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకొన్న యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్. బాహుబలి తర్వాత ప్రభాస్ పెళ్లి చేసుకొంటాడనే వార్తలు అప్పట్లో జోరందుకున్నాయి. బాహుబలి తర్వాత సాహో సినిమా ద ృష్టిపెట్టిన ప్రభాస్.. మరో ఏడాది అగాల్సిందేనని క్లారిటీ ఇచ్చాడు ఈ యంగ్ రెబల్‌స్టార్. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. అనుష్కతో పెళ్లి వార్తలు, ప్రభాస్‌కు పెళ్లి కూతురు కావాలి అని రానా చేసి ప్రకటన, తన పెళ్లిపై ప్రభాస్ వివరణ ఇచ్చాడు. బాహుబలి రిలీజ్ తర్వాత అనుష్కతో ప్రభాస్ అఫైర్ జోరుగా సాగుతున్నది. త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకొంటారు. అందుకే అనుష్క సినిమాలను అంగీకరించడం లేదు అని మీడియాలో గాసిప్స్ జోరుగా ప్రచారమయ్యాయి. అయితే ఆ రూమర్లపై ప్రభాస్, అనుష్క స్పందించి వాటిని ఖండించారు. అంతేకాకుండా తనపై ఇలాంటి వార్తలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని అనుష్క హెచ్చరించింది. అనుష్కతో పెళ్లి, అఫైర్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. సినీ సెలబ్రిటీలకు అలాంటి ఇబ్బందులు తప్పవు. అలాంటి రూమర్లు రావడం చాలా సహజం. ఇలాంటి వార్తలు వస్తాయని ముందే ఊహించాను. ఎవరైనా హీరో ఓ హీరోయిన్‌తో వరుసగా రెండు, మూడు సినిమాలు చేస్తే ఇలాంటి గాసిప్స్ రావడం చాలా సహజం అని ప్రభాస్ అన్నారు. మొదట్లో తనపై ఇలాంటి రూమర్లు వస్తే చాలా బాధపడే వాడిని. ప్రస్తుతం సర్వసాధారణమైపోయాయి కాబట్టి వాటిని పట్టించుకోవడం లేదు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి వార్తలు రాయడం సరికాదని బాధపడే వాడిని. ఇప్పుడు అలాంటి వార్తలను పట్టించుకోవడం లేదు అని ప్రభాస్ పేర్కొన్నారు.

# చిత్రభాను

# బాధ్యతగల పౌరుడిని..



నాన్నకు ప్రేమతో షూటింగ్ సందర్భంగా సేవా పన్ను చెల్లించలేదనే ఆరోపణలతో అందిన కాగ్ నోటీసులపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. వినోద రంగంలో సేవా పన్ను చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై కాగ్ నివేదికను కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవా పన్ను చెల్లించలేదంటూ జూనియర్ ఎన్టీఆర్‌కు, రణ్‌బీర్ కపూర్ నోటీసులు ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. టాలీవుడ్ చిత్రం 'నాన్నకు ప్రేమతో' సినిమాలో హీరోగా నటించిన ఎన్టీఆర్ లండన్‌కు చెందిన వైబ్రంట్ విజువల్ లిమిటెడ్ ప్రొడ్యూసింగ్ కంపెనీ నుంచి 2015లో రూ.7.33 కోట్లు పారితోషికంగా తీసుకున్నారని కాగ్ ఆ నివేదికలో పేర్కొంది. ఎక్స్‌పోర్ట్ ఆఫ్ సర్వీసు కింద పరిగణించి తాను చెల్లించాల్సిన రూ. 1.10 కోట్ల సర్వీసు పన్ను మినహాయించారని వివరిస్తూ జూనియర్ ఎన్టీఆర్‌కు నోటీసులు అందజేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ నోటీసులపై స్పందించారు. పలు దినపత్రికల్లో వచ్చిన సర్వీస్ టాక్స్ మినహాయింపు కథనంపై బాధ్యతాయుత పౌరుడిగా స్పందన తెలియజేయటం సబబు అని భావించాను. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలను వెల్లడించడం భావ్యమని భావిస్తున్నా. నాన్నకు ప్రేమతో చిత్రం లండన్‌లో రూపొందించడం జరిగింది. విదేశాల్లో అందించిన సేవలకు స్వదేశంలో సర్వీస్ టాక్స్ నిబంధనలు వర్తించవు అని చెప్పారు. దాంతో నాన్నకు ప్రేమతో సినిమా నిర్మాతల వద్ద సర్వీస్ టాక్స్ వసూలు చేయలేదు. 2016 లో ఇదే విషయంపై కాగ్ నుంచి వచ్చిన నోటీసులకు లిఖితపూర్వకంగా మా ఆడిటర్ స్పందించారు. ఆ స్పందన తర్వాత ఎలాంటి అధికారిక ఉత్తర్వులు గానీ, నోటీసులు గానీ అందలేదు చాలా సంవత్సరాలుగా ఆదాయపు పన్ను, సేవా పన్ను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాను. బాధ్యాయుత పౌరుడిగా నా చట్టపరమైన బాధ్యతలను ఎన్నడూ మరువలేదు. ఈ విషయంలో సంబంధిత అధికారుల నుంచి నాకు ఆదేశాలు అందితే అందుకు స్పందిస్తాను. నా వైపు నుంచి నేను చట్టపరంగా చెల్లించాల్సిన రుసుము ఏమైనా ఉంటే, అణా పైసలతో సహా చెల్లించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. చట్టమంటే నాకు ఎనలేని గౌరవం ఉంది అని ఎన్టీఆర్ తెలిపారు.

# అలా చేస్తే చెప్పుతో కొడుతా..



టాలీవుడ్‌లో వరుస సక్సెస్‌లతో దూసుకెళ్తున్న అందాల తారల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన కొద్ది రోజుల్లోనే అగ్రతారలతో జతకట్టింది. ప్రస్తుతం ప్రిన్స్ మహేశ్‌బాబుతో స్పైడర్, యువ హీరో బెల్లంకొండ శ్రీనుతో జయ జానకి నాయక చిత్రాల్లో నటిస్తున్నది. జయ జానకి నాయక చిత్రం ఆగస్టు 11న రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రముఖ టెలివిజన్ చానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడింది.. త్వరలో ప్రసారం కానున్న కార్యక్రమంలో పలు అంశాలను మీడియాతో పంచుకొన్నది. తొలి తెలుగు సినిమాలో నటించేటప్పుడు తెలుగు రాదు. మొదటి రోజు షూటింగ్‌లో డైలాగులు చెప్పలేక ఏడ్చాను. గాలివాటున అవకాశాలు రావడం లేదు. నాకు లభిస్తున్న పాత్రల వెనుక నా హర్డ్ వర్క్ ఉంది. ప్రేక్షకులు ఆదరించినంత కాలం నటిస్తూనే ఉంటాను అని రకుల్ చెప్పింది. టాలీవుడ్‌లో డ్రగ్స్ వ్యవహారంపై కూడా రకుల్ స్పందించింది. సమాజంలో జరిగిన దొంగతనం గురించి మీకు తెలుసా అనే విధంగా విచారణ జరుగుతున్నదని ఆమె అన్నారు. డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటులకు సంబంధం లేదని ఆమె అన్నారు. సినీ నటులు అనే సరికి ఈ కేసుపై ప్రజలు ఆసక్తిని చూపిస్తున్నారని పేర్కొన్నారు. చూడటానికి బాగానే ఉంటాను. అందంగా కనిపిస్తాను. కానీ ఇంతవరకు ఎవరూ ప్రపోజ్ చేయలేదు. ఒకరిద్దరు ప్రయత్నించినా వారికి వర్కవుట్ కాలేదు అని అఫైర్స్ గురించి రకుల్ చెప్పింది. తాను పెద్దలు కుదిర్చిన పెళ్లిని చేసుకోనని, ప్రేమ పెళ్లి చేసుకొంటానని ఆమె పెళ్లిపై స్పష్టం చేసింది. పురుషాధిక్యత సమాజంలో కొన్ని విషయాల్లో మహిళలు సర్దుకుపోక తప్పదని అన్నారు. నేను చేసుకోబోయే వ్యక్తికి సినిమాలు అంటే ఇష్టం ఉండాలి. మంచి హైట్ ఉండాలి. భోజన ప్రియుడై ఉండాలి. నువ్వు అలా ఉండాలి.. ఇలా ఉండాలి అంటే ఒప్పుకోనని రకుల్ చెప్పారు. నా జీవితంలో ఎవరైనా అడ్డంకులు స ృష్టించాలని ప్రయత్నిస్తే వారిని చెప్పుతో కొడతాను అని రకుల్ చెప్పారు.

# అమలాపాల్ అందాల ఆరబోత?



సుశీ గణేశన్ దర్శకత్వంలో జీవన్, మాళవిక, సోనియా అగర్వాల్, అబ్బాస్ నటించిన చిత్రం 'తిరుట్టుపయలే'. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ రూపుదిద్దుకుంటోంది. ఇందులో బాబిసింహా హీరోగా నటిస్తున్నారు. ప్రసన్న కీలకపాత్ర పోషిస్తున్నారు. అమలాపాల్ కథానాయిక. సుశీ గణేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. జూన్ 24వ తేదీన చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఇప్పటి వరకు దాన్ని 5 లక్షల మంది చూశారు. ఫస్ట్‌లుక్‌ను నటుడు విజయ్ సేతుపతి ఇటీవల విడుదల చేశారు. ఈ చిత్రంలో అమలాపాల్ ఎక్కువపాళ్లు అందాలు ఆరబోసినట్లు తెలుస్తోంది. కథానాయికగా ఈ సినిమా తనకు మరింత గుర్తింపు ఇస్తుందని కూడా ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అక్టోబరులో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు

# 'కొత్త కొత్త సినిమాలు చేయాలన్నది నా లక్ష్యం



ఈ రోజుల్లో సినిమా ఇండస్ట్రీలో రెమ్యూనరేషన్ అనే అంశం చాలా కీలకంగా మారింది. హీరో తీసుకునే రెమ్యూనరేషన్ బట్టే సినిమా బడ్జెట్ ఆధార పడి ఉంటుంది. హీరో స్థాయిని బట్టి, అతని సినిమాలకు అభిమానులు, ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను బట్టి సినిమా ఏ స్కేలులో తీయాలనే లెక్కలు వేస్తుంటారు. బాహుబలి సినిమా తర్వాత రానాకు ఎంత పేరొచ్చిందో... తను చేసిన భల్లాలదేవ పాత్రకు ఎంత గుర్తింపు వచ్చిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమా తర్వాత రానా రెమ్యూనరేషన్ అమాంతం పెరిగిందనే ప్రచారం జరిగింది. 'కొత్త కొత్త సినిమాలు చేయాలన్నది నా లక్ష్యం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేయాలంటే నా దగ్గర పది కథలున్నాయి. కానీ నేను అలాంటి దారిలో వెళ్లాలను కోవడం లేదు..... సినిమా కథ, తన పాత్ర గురించే తప్ప రెమ్యూనరేషన్ గురించి అసలు పట్టించుకోవడం లేదు. బాహుబలి.. ఘాజీ లాంటి సినిమాలు ఎప్పుడో కానీ రావు. 'ఘాజీ' తీయడం పెద్ద రిస్క్. కొత్త సినిమా చూపించాలనే తపనతో నిర్మాత ముందుకొచ్చినప్పుడు నటుడిగా నేను సపోర్టివ్వాలి. అందుకే పారితోషికం గురించి మాట్లాడలేదు. ఆ మాటకొస్తే నేను చేసే ప్రతి సినిమాకూ రిలీజ్ తర్వాత లాభాలొస్తే వాటా తీసుకుంటాను. నేనసలు సినిమా మొదలయ్యే ముందు రెమ్యూనరేషన్ గురించే మాట్లాడను. కొత్త తరహా సినిమాలు తీయడం రిస్క్. నిర్మాత ఆ రిస్క్ తీసుకోవడానికి రెడీ అయినప్పుడు నేను ఆర్టిస్టుగా ముందుకు రావాలి. ఘాజికి అడ్వాన్సేమీ తీసుకోకుండా ఐదు నెలల డేట్లిచ్చాను. నిర్మాతలు చాలా హ్యాపీ'' " అని బాహుబలి తర్వాత ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. అదే పద్ధతిని ఇప్పుడు కూడా పాటిస్తున్నట్టే ఉన్నాడు. చిత్రానికి నిర్మాతలు మరీభారీగా పెట్టకపోయినా దాదాపు 11 కోట్ల పెట్టుబడి పెట్టారు. అయితే డైరెక్టర్ తేజకి, హీరో రానాకీ ఈ చిత్రంలో పావలా వాటా ఇచ్చేట్లు నిర్మాతలు ముందే ఒప్పందం చేసుకునే ఈ సినిమాని సెట్స్ మీదకి తీసుకెళ్లారు. ఇక సినిమా స్టార్ట్ చేసిన తర్వాత సినిమాకి మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి.



# ఒక్క హిట్టు ఇవ్వు బాసూ..

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తన కెరీర్‌లో ఎన్నడూ లేని గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఇటీవల ఆయన రూపొందించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందుతున్నాయి. ఆయన ఎంచుకున్న కథలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. ఒకప్పుడు గులాబీ, అంతఃపురం, మురారీ, నిన్నే పెళ్లాడుతా లాంటి చిత్రాలతో బాక్సాఫీస్‌ను దడదడలాడించాడు కృష్ణవంశీ. ఆయన సినిమాలు వస్తున్నాయంటే ఫ్యామిలీ ఆడియెన్స్‌లో పండుగ వాతావరణం నెలకొని ఉండేది. కానీ వరుసగా చిత్రాలు ఫ్లాప్ కావడంతో కృష్ణవంశీలో క్రియేటివి కనిపించడం లేదనే ఆందోళన సినీ అభిమానుల్లో వ్యక్తమవుతున్నది. టాలీవుడ్‌లో సంచలనం స ృష్టించిన శివతో పాటు అనేక చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేస్తూ.. గులాబీ చిత్రంతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత ఆయన రూపొందించిన నిన్నే పెళ్లాడుతా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన సింధూరం విమర్శకులను మెప్పించింది. అంతఃపురం, సముద్రం, ఖడ్గం లాంటి వైవిధ్యమైన చిత్రాలు ఆయన దర్శకత్వ ప్రతిభకు అద్దం పట్టాయి. సరైన హిట్టు లేక సతమతమవుతున్న ప్రిన్స్ మహేశ్‌కు మురారీ రూపంలో బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. ఇలా దూసుకుపోతున్న సమయంలో చక్రం, డేంజర్ చిత్రాలు కృష్ణవంశీ జోరుకు కళ్లెం వేశాయి.

# లంకను చుట్టేసిన కోహ్లీ సేన

## • శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : 183 • రెండో ఇన్నింగ్స్: 209/2



కొలంబో: భారత్-శ్రీలంకల మధ్య జరుగుతున్న రెండో టెస్టుపై కోహ్లీ సేన పూర్తి పట్టు సాధించింది. అద్భుతం జరిగితే తప్ప శ్రీలంక ఓటమి దాదాపు ఖరారైపోయినట్లే. రెండో టెస్టు మూడో రోజు ఆటలో భారత జట్టు.. ప్రత్యర్థి ఆటగాళ్లపై సంపూర్ణ ఆధిపత్యం కనబరిచింది. దీంతో మూడో రోజు తొలి సెషన్‌లోనే లంక తొలి ఇన్నింగ్స్ చాప చుట్టేసింది. అశ్విన్ స్పిన్ మాయాజాలం ముందు లంకేయులు నిలువలేక.. పెవిలియన్‌కి క్యూ కట్టారు. మొదటి ఇన్నింగ్స్‌లో లంక 183 పరుగులకే కుప్పకూలడంతో భారత్‌కు 439 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను 622/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తక్కువ పరుగులకే లంక ఔట్ కావడంతో ఫాలో ఆన్ ప్రారంభించిన లంక.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది.

**కుశాల్ మెండిస్ శతకం**

లంచ్ విరామం తర్వాత ఫాలోఆన్ ఆరంభించిన లంకకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 3వ ఓవర్లోనే ఓపెనర్ ఉపుల్ తరంగ వికెట్ కోల్పోయింది. ఆ స్థానంలో వచ్చిన మెండిస్ మరో ఓపెనర్ కరుణరత్నేకి అండగా నిలిచాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధశతకాలు నమోదు చేశారు. అనంతరం శతకం సాధించి దూకుడు మీదున్న మెండిస్‌ని పాండ్య పెవిలియన్‌కి పంపాడు. 54.5వ ఓవర్ వద్ద హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో మెండిస్(110) సాహాకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

**అశ్విన్ ఖాతాలో 5 వికెట్లు**

భారత బౌలర్ రవిచంద్రన్ అశ్విన్.. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, జడేజా, షమి చెరో రెండు వికెట్లు తీశారు. లంక తొలి ఇన్నింగ్స్‌లో నిరోషన్ డిక్వెల్లా(51) తప్ప ఏ ఒక్కరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు.

రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన లంకను ఆదిలోనే ఉమేశ్ దెబ్బతీశాడు. ఓపెనర్ తరంగ(2) వికెట్ తీసి లంకను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత కరుణరత్నే-మెండిస్ జోడీ భారత్ ఆధిపత్యాన్ని తగ్గించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి లంక రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేయగా, ఇంకా 230 పరుగులు వెనుకబడే ఉంది.

# మెగాస్టార్‌తో...

## ఎంపీ కవిత సెల్ఫీ



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ ఆవరణమంతా సందడిగా కనిపించింది. ఉల్లాసభరితంగా ఆహ్లాదకరంగా దర్శనం ఇచ్చింది. శనివారం పోలింగ్ నేపథ్యంలో ఓటు వేసేందుకు ఢిల్లీకి వచ్చిన తెలుగు ప్రాంతాల ఎంపీలు మరింత ఆకర్షణీయంగా కనిపించారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఒకరినొకరు సరదాగా పలకరించుకున్నారు. వీరిలో ముఖ్యంగా టీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత మరింత ఆకట్టుకున్నారు. తనకు ఎదురైన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి నమస్కారాలు చేస్తూ ముందుకు వెళ్లిన ఆమె కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు చిరంజీవితో సరదాగా కనిపించారు. ఆయనతో కలిసి సెల్ఫీ దిగారు. కవితతోపాటు ఇతర ఎంపీలు కూడా చిరుతో సెల్ఫీలు దిగారు. ఓటింగ్ అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల ప్రకారం బీజేపీ అభ్యర్థి వెంకయ్యనాయుడికే తాము ఓటు వేశామని చెప్పారు. ఇక ఎంపీ కవిత చిరంజీవితో కలిసి దిగిన సెల్ఫీని ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ ఫ్యాన్ మూమెంట్ విత్ మెగాస్టార్ అంటూ ట్వీట్ చేశారు.

# తెలుగు సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం

## రాష్ట్ర భాషా, సాంస్క ృతిక శాఖ సంచాలకుడు విజయభాస్కర్

విజయవాడ: తెలుగుభాష సంస్కృతి, సంప్రదాయాలు, కళలను అంతర్జాతీయ స్థాయిలో వ్యాప్తి చెందేవిధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో క ృషి చేస్తోందని ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర భాషా సాంస్క ృతికశాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. సిద్ధార్ధ కళాపీఠం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం సుమధుర కళానికేతన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి హాస్యనాటికల పోటీలు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాంస్క ృతిక రంగ అభివ ృద్ధికి పలు విధాలుగా ముఖ్యంగా తమను సంప్రదించిన వారందరికీ తమ పరిధిలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ హాస్యనాటికలు మానసిక ఆనందాన్నిస్తాయని 44సంవత్సరాలుగా ఏటా హాస్యనాటిక పోటీలు నిర్వహిస్తున్న సుమధర నిర్వాహకులు అభినందనీయులన్నారు.

ప్రముఖ రంగస్థల, సినీనటులు వంకాయల సత్యనారాయణను శనగల కబీర్‌దాస్ స్మారక పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు సామంతపూడి నరసరాజు అధ్యక్షత వహించారు. ఎం.సి.దాస్, దేవినేని కిషోర్‌కుమార్, బసవకుటుంబరావు, చివుకుల సుందరరామశర్మ, తదితరులు పాల్గొన్నారు. సిద్ధార్ధ కళాపీఠం తరపున రూ.లక్ష విరాళాన్ని సుమధుర సంస్థకు అందజేశారు.

హాస్యం పంచిన నాటికలు: శుక్రవారం ప్రదర్శించిన నాటికల్లో ప్రథమంగా బాలాజీ ఆర్ట్స్ కానూరు వారు 'వామ్మో గుత్తొంకాయ్' నాటికను ప్రదర్శించారు. తెలుగువారి సంస్క ృతిని ప్రతిబింబించే గోంగూర, గుత్తొంకాయ్, ఆవకాయ వంటి పచ్చళ్ళు, కూరలు తెలుగుజాతిలో మమేకమై అంతర్జాతీయఖ్యాతిని తీసుకొచ్చాయి.

వీటిలో 'గుత్తొంకాయ్' కూరను పాశ్చాత్యపోకడలతో వండిన ఒక ఆధునిక మహిళ 'వామ్మో గుత్తొంకాయ్' అనిపించిన సంఘటనను హాస్యాన్ని పండించింది. చిలకలూరిపేటకు చెందిన అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్‌వారు ప్రదర్శించిన 'అక్క అలుగుడు - చెల్లి సణుగుడు' నాటిక, గుంటూరుకు చెందిన గణేష్ ఆర్ట్స్ థియేటర్స్ ప్రదర్శించిన 'తొక్క తీశారు' నాటికలు ప్రేక్షకులకు ఆనందాన్ని పంచిపెట్టాయి.



# ఆప్ ఎమ్మెల్యే అరెస్టు



దిల్లీ: దిల్లీ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఆప్ ఎమ్మెల్యే సురేంద్ర సింగ్‌ను పోలీసులు అరెస్టుచేశారు. ప్రభుత్వ ఆస్తులను పాడుచేస్తున్నారంటూ నమోదైన కేసు విచారణకు ఆయన కోర్టులో హాజరుకాకపోవడంతో పోలీసులు ఈ రోజు అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం పటియాలా న్యాయస్థానంలో హాజరు పరచగా.. ఈ నెల 17 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

హోర్డిం గులు, పోస్టర్లు అతికిస్తూ ప్రభుత్వ ఆస్తులను పాడుచేస్తున్నారంటూ నార్నియా ప్రాంత వాసులు ఆయనపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గతంలో నకిలీ డిగ్రీ సర్టిఫికేట్ వివాదంలోనూ సురేంద్ర సింగ్ వార్తల్లోకెక్కారు.

# మరణం లేని మహా దర్శకుడు దాసరి

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



విజయవాడ: మరణం లేని మహా దర్శకుడు దాసరి నారాయణరావు అని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. దాసరి అటు చిత్ర పరిశ్రమ, ఇటు రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. మహానటి సావిత్రి సాహిత్య, సాంస్కృతిక కళాపీఠం, సంక్షేమ సంఘం, విజయవాడ కళాపీఠం, సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో దాసరి నారాయణరావు విగ్రహాన్ని, మహానటి సావిత్రి బుక్ ఆఫ్ రికార్డ్స్-2017 పుస్తకాన్ని సినీనటి వాణిశ్రీతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలపై దాసరి సినిమాలు తీశారని అన్నారు. కళామతల్లిని గౌరవించిన దాసరి విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు తీసిన 151 చిత్రాలకు గుర్తుగా 151 మంది కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని గ్రామం అభివృద్ధికి రూ.4.5 లక్షలు

నందివాడ: అక్కినేని నాగేశ్వరరావు తన సొంతూరు వెంకట రాఘవపురాన్ని అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేశారని, గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా తీసుకురావడంతో ఇక్కడ ప్రగతికి దాతలు ముందుకొచ్చారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు తెలిపారు. రెండు వేలలోపు జనాభా ఉన్న గ్రామాలకైతే 10శాతం జన్మభూమి కింద విరాళం ఇస్తే వచ్చిన నగదుకు మిగిలిన 90 శాతం నిధులను గ్రామాభివ ృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ విధంగా అక్కినేని గ్రామం వీఆర్‌పురం అభివ ృద్ధికి అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కింద అక్కినేని వెంకట్, తానా ఫౌండేషన్ తరపున ఎన్నారై డాక్టర్ కాకరాల ప్రసాద్ చౌదరి చెరో రూ.2.25 లక్షలు మొత్తం రూ. 4.5 లక్షలను విరాళంగా అందజేసినట్లు చెప్పారు. ఈ నిధులను పార్టీ నాయకులతో కలిసి గురువారం గ్రామ పెద్దలు, పాలక సభ్యులకు రావి అందజేశారు. దాతలిచ్చిన రూ.4.5 లక్షలకు ప్రభుత్వం రూ.90శాతం నిధులు రూ.45 లక్షలు జోడించి గ్రామాభివ ృద్ధికి వెచ్చించనున్నట్లు చెప్పారు. పీసీ ఛైర్మన్ గుత్తా చంటి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఆరెకపూడి రామశాస్త్రులు మాట్లాడుతూ అక్కినేని వెంకట్, ప్రసాద్ చౌదరిలను ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకొస్తే గ్రామాల్లో సమస్యలన్నీ ఇట్టే తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో డీసీ ఉపాధ్యక్షుడు సతీశ్, కుదరవల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు వర్రే రంగారావు, పాలక సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## పలువురు వైద్యాధికారుల బదిలీ

గుంటూరు: ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తూ ఇన్‌సర్వీసు కోటాలో పీజీ వైద్య విద్య పూర్తి చేసిన పలువురు వైద్యాధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు అరుణకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో జరీనా ఫర్వీన్ సయ్యద్‌ను పాంద్రపాడు నుంచి పీవీపాలెంకు బదిలీ చేశారు. ప్రకాశం జిల్లా ఎస్‌కొండలో పనిచేస్తున్న మధు ప్రభాకరబాబును వేమూరులో, తూర్పుగోదావరి జిల్లా గొదిలంకల నుంచి వినుకొండలో, నకరికల్లులో పనిచేస్తున్న లక్ష్మీభవాణిని ఈపూరులో నియమించారు. వరంగల్ ప్రాంతీయ ప్రయోగశాలలో పనిచేస్తున్న వి.సోమ్లానాయక్‌ను నాదెండ్లలో నియమించారు. వెనిగండ్లలో పనిచేస్తున్న బాలసుధను పశ్చిమగోదావరి జిల్లా ఎల్‌బీచర్లలో నియమించారు. పొన్నూరులో పనిచేస్తున్న హరికను తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో నియమించారు. కృష్ణాజిల్లా మోతూరులో పనిచేస్తున్న వి.స్వప్నలతను పొన్నూరుకు బదిలీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా వీఆర్‌గూడెంలో పనిచేస్తున్న ఆశాకిరణ్‌ను కొల్లిపరకు బదిలీ చేశారు. నగరంలో పనిచేస్తున్న డీవీకే హరిణిని తెనాలి జిల్లా ఆసుపత్రిలో నియమించారు. పెదకూరపాడులో పనిచేస్తున్న కె.ఆశాను డి.రాజకిషోర్‌ను జిల్లా ఆసుపత్రి రాజమండ్రి, తిరుపతిలో పనిచేస్తున్న కె.కవితను జిల్లా ఆసుపత్రి తెనాలికి మార్చారు.

# మూడు కుటుంబాల్లో ఆధార్ ఆనందాలు !



బెంగళూరు : మొన్న ఛత్తీస్‌గఢ్, నిన్న హరియాణాలో రెండు వేర్వేరు కుటుంబాల్లో ఆధార్ ఆనందాలు వెల్లివిరియగా.. నేడు తెలుగు రాష్ట్రాలకు చెందిన మూడు కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. ఎప్పుడో కొన్నేళ్ల క్రితం కుటుంబాలకు దూరమైన ముగ్గురు దివ్యాంగ యువకులను ఆయా కుటుంబాలకు చేరువ చేసింది. బెంగళూరులోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ప్రాంతీయ కార్యాలయం ఈ ఏడాది మే 28న ఆధార్ నమోదు డ్రైవ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బళ్లారిలోని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆనాథాశ్రమంలోనూ ఈ కార్యక్రమం చేపట్టింది. ఇక్కడ ముగ్గురు యువకుల ఆధార్ వివరాలను నమోదు చేయడానికి ప్రయత్నించగా.. అప్పటికే వారి వివరాలు ఆధార్‌తో అనుసంధానం అయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో వారి వివరాలు తెలుసుకోగా.. వారి నివాసాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నట్లు తేలింది.

దీంతో ఆధార్ అధికారులు స్థానిక అధికారుల సాయంతో ఇవాళ వారి కుటుంబాలకు చేరువ చేశారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన కల్యాణ్ (14) గతేడాది అక్టోబర్‌లో అనాథాశ్రమంలో చేరాడు. ఆధార్ నమోదు చేసే సమయంలో అప్పటికే బోయిన కల్యాణ్ పేరిట వివరాలు నమోదై ఉండడంతో వాళ్ల తల్లిదండ్రులకు సమాచారం అందించారు.








Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ★ e-mail: vijayabhanudaily@gmail.com